కర్నూలు | నంద్యాల
వార్త
14 నవంబర్ 2025 శుక్రవారం పేజీలు 4

# ఉపాధి హామీ పనుల్లో..వందశాతం లక్ష్యాన్ని సాధించాలి



**నంద్యాల,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి**
జిల్లాలో ఉపాది హామీ పథకము కింద నిర్దేశించినఅన్ని లక్ష్యాలను వందశాతము సాదించే దిశగా కృష్టి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. గురువారం కలెక్టరు క్యాంపు కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్సు ద్వారా ఉపాది హామీ పనుల పురోగతిపై ఏపిఓలు యంపిడిఓలతో సమీక్ష సమవేషము నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్సు నుండి డ్వామా పిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో అన్ని విభాగాల్లో ఉపాది హామీ పనులు ముందంజలో ఉండేలా అదికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో యావరేజ్ వేజ్‌రేట్ పెరగడానికి హౌసింగ్,హార్టికల్చర్ ,సోక్ ఫిట్స్ వంటి పనులను ప్రాదాన్యతగా చేపట్టాలని కలెక్టరుఅదేశించారు. కొత్తపల్లి.బండిఅత్మకూరు అళ్లగడ్డ, మండలాలు తక్కువ శాతముపురోగతి సాదించాయని చెప్పారు. ప్రతి మండలంలో కనీసం వెయ్యి కుటుంబాలలకు వంద రోజులు ఉపాది కల్పిస్తే జిల్లాకు కేటాయించిన మొత్తం లక్ష్యాన్ని చేరుకోవడముసాద్యము అవుతుందని చెప్పారు. పల్లె పండుగ పనుల్లో బాగంగా గోకులం సోక్ పిట్స్ ఇవంటి పనుల్లో ఉయ్యాలవాడ, కొత్తపల్లి అళ్లగడ్డ శిరువెళ్ల మండలాలు తక్కువ పురోగతి సాదించాయని పురోగతి లే ని మండలాలపై చర్యలు తీసుకుంటామని కలెక్టరు హెచ్చరించారు. జిల్లాకు 59వేల కంపోస్ట్ పిట్స్ లక్ష్యం కేటాయించగా ఇప్పటి వరకు కేవలము 5వ ఏల ఫిట్స్ మాత్రమే పూర్తి అయ్యాయని తెలిపారు.ఇందులో డోన్, ప్యాపిలి,కొలిమిగుండ్లరుద్రవరము కొత్తపల్లి నందికొట్కూరు అత్మకూరు మండలాలు వెనుకబడ్డాయని చెప్పారు. హార్టికల్చర్ పనుల్లోకూడా కేటాయించిన లక్ష్యాలను సాదించేలా అదికారులు కృషిచేయాలని కలెక్టరు అదేశించారు.

## శ్రీశైలంలో కంబి మండపంకు భూమిపూజ..

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు13,ప్రభాతవార్త :**
శ్రీశైల క్షేత్రంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో కర్ణాటక భక్తుల కోరకు కంబి మండపం,యాత్ర నివాస్ వసతి గదులు నిర్మించేందుకై గురువారంనాడు భూమి పూజ కార్యక్రమం చేసారు.ఈ భూమి పూజ కార్యక్రమం జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ డాక్టర్ చెన్నసిద్ద రామ పండితారాధ్య మహా స్వామీజీ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంకు శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి,శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు పాల్గోన్నారు. ముందుగా పీఠాధిపతికి ఏమ్మెల్యే,ఆధ్యక్షులు ఇరువురు పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు.తదుపరి అర్చకులు సంప్రదాయబద్దంగా వేదమంత్రోచ్ఛరణలు పఠించారు.అనంతరం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు.తదుపరి శిలాపలకంను ప్రారంబించారు.ఈ సందర్భంగా స్వామీజీ మీడియాతో మాట్లాడుతూ శ్రీశైలకు వచ్చే భక్తులకు కంబి మండపం,వసతి గదులు నిరా ్మణం పూర్తి అయ్యాకా ఎంతగానో ఉపయేగ పడుతుందని న్నారు.దేవస్థానం వారు ఈ నిర్మాణానికి 2 ఎకరాల స్థలంను కేటాయించడం జరిగిందని చెప్పారు.అదే విదంగా ఏమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ భూమిపూజ కార్యక్రమంకు స్వామీజి నన్ను ఆహ్వానించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు.శ్రీశైలక్షేత్రం అనేది రానున్న రోజుల్లో మరింత అబివృద్ధి చెందడం జరుగు తుందని చెప్పారు.అనంతరం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డిని, శ్రీశైలం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడుని స్వామిజీ శాలువాలతో,పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం అర్చకస్వాములు,శ్రీశైల దేవస్థానం ఈఈ నరసింహారెడ్డి, ఏఈఈ ప్రణయ్,శ్రీశైలం మండలం తేదేపా ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# కోరలు ఛాస్తున్న.. కల్తీకల్లు..!



- విచ్చలవిడిగా కల్తీకల్లు అమ్మకాలు
- డైజోఫాం, క్లోరోఫాం కలిపి కృత్రిమ కల్లు తయారీ
- కల్తీకల్లు అలవాటుతో పేద కుటుంబాలు బలి
- (మామూలుగా) తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు
- జిల్లాలో, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కల్తీకల్లు మాఫియా బరితెగింపు

2లో

**కల్లు లేకుండానే నీళ్లలో మత్తు పదార్థాలు కలిపి కృత్రిమ కల్తీకల్లు తయారీ జరుగుతోంది. ప్రాణాంతకమైన డైజోఫాం, క్లోరోఫాం వంటి విషపూరిత మత్తు పదార్థాలను వాడుతున్నారు. పట్టణాలతో పాటు ప్రతి గ్రామంలో కల్తీకల్లు తయారీ, అమ్మకాలు జరుగుతున్నాయి. జిల్లాలో ప్రాణాంతక కల్తీకల్లు వ్యాపారం అడ్డూఅదుపు లేకుండా విచ్చలవిడిగా నడుస్తోంది. కల్తీకల్లుకు అలవాటు పడ్డవారు తాగకుండా ఒక్కరోజు కూడా ఉండలేరు. మానేస్తే శారీరక, మానసిక సమస్యలతో వింతగా ప్రవర్తిస్తారు. క్రమం తప్పకుండా తాగితే అనతికాలంలోనే తీవ్ర అనారోగ్యం పాలై ప్రాణాలు కోల్పోతున్నారు. పేదల నెత్తురు తాగుతూ, పెద్ద ఎత్తున సంపాదిస్తున్న జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో జరుగుతోంది. ఉదయం నుంచి రాత్రి వరకు కల్లు దుకాణాల్లో కల్తీకల్లు అందుబాటులో ఉంటుంది. చౌకగా దొరకడంతో కాయకష్టం చేసే పేదవాడు అలసట తీరడానికి సేవించడం మొదలై, బానిసలుగా మారుతున్నారు. ఒకప్పుడు ఈత కల్లులో కొంత నిషా(మత్తు ) వచ్చే పదార్థాలు కలిపేవారు. అప్పట్లో అనారోగ్యం పాలయ్యేవారు కాదు.. నేడు కల్లు లేకుండానే నీళ్లలో మత్తు పదార్థాలు ఎక్కువ మోతాదులో కలిపి కల్తీకల్లు తయారీ చేస్తూ, అమ్మకాలు చేస్తున్నారు. అనతికాలంలోనే కల్లు వ్యాపారస్థులు రూ. కోట్లకు పడగలెత్తుతున్నారు. కల్తీ కల్లు బారిన పడి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. తీవ్ర అస్వస్థకు గురై, వందల ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరిగాయి. సంఘటనలు జరిగినప్పుడే స్పందించే అధికారులు తర్వాత అటువైపు చూడకపోవడంతో కల్తీకలు వ్యవహారం జోరుగా సాగుతోంది. జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కోరలు చాస్తూ, పేదల ప్రాణాలను తీస్తున్న ప్రాణాంతక కల్తీకల్లు వ్యవహారం పై .. ప్రత్యేక కథనం..!**



**కర్నూలు నవంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రాణాంతక పదార్థాలతో కల్తీకల్లు తయారా..? ఒకప్పుడు స్వచ్ఛమైన ఈత కళ్ళు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గంతో పాటు పలు నియోజకవర్గాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో దొరికేది. స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేది. ఈత వనాల్లో అహ్లాదతో పాటు ఆరోగ్యం కూడా దొరికేది. క్రమేనా కల్లు వ్యాపారంగా మారిపోయింది. కృత్తిమ కల్తీకల్లు తయారీ, అమ్మకాలు క్రమేనా పెరిగిపోయాయి, గీతా కార్మిక వృత్తిని నిర్వీర్యం చేస్తూ గుత్తేదార్ల చేతిలోకి కల్లు దందా వెళ్ళిపోయింది. ప్రస్తుతం..

## ఆర్ టి సి బస్టాండ్ లో విస్తృత తనిఖీలు..

**: ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో అప్రమత్తత**



**కర్నూలు, నవంబర్ 13, ప్రభాతవార్త :**
ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో కర్నూలు పట్టణంలో ఏలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ ఆవరణంలో, నెలల తరబడి బైక్ లు, కార్లు పార్కింగ్ చేసిన ప్రదేశాలలో , పార్సిల్ రవాణా కార్యాలయంలో తనిఖీలు చేపట్టామని కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు. ఈ సంధ ర్భంగా గురువారం కర్నూలు డిఎస్పీ కర్నూలు పట్టణ సిఐలు నాగరాజారావు, మన్సురుద్దీన్, కర్నూలు నాల్గవ పట్టణ ఎస్సై శ్రీనివాసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు, పోలీసు జాగీలాల తో కలిసి కర్నూలు ఆర్ టిసి బస్టాండ్ లోని అనుమానితుల ప్రయాణికుల బ్యాగులు, బస్టాండ్ పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.అనుమానితుల కదలికలు, పార్సిల్ కార్యాలయంలో లగేజీలపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 112 కు గాని , డయల్ 100 కు గాని , స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని ప్రజలకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ సూచించారు.



## దేశ ఐక్యతను సమగ్రతను కాపాడాలి

**: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి**




**ఆదోని నవంబర్ 12 ప్రభాతవార్త :**
ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఆదోని లో "మై భారత్" ఆద్వర్యం లో నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ ర్యాలీ ( యూనిటీ మార్చ్) కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి, ఎంపీ బస్తీపతి నాగరాజు కలిసి పాల్గొన్నారు. ఆదోని పట్టణం పుర వీధుల గుండా యూనిటీ మార్చ్ నిర్వహించి మున్సిపల్ మైదానం లో సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ దేశంలో సర్దార్వల్లభాయ్ పటేల్ జీ దేశానికి చేసిన సేవలు కొనియాడారు.ఆధునిక భారత దేశంలోనీ అత్యంత ముఖ్యులైన వ్యక్తుల్లో సర్దార్ పటేల్ జీ మొదటివారిగా నిలుస్తారని, ఆయనలో అనేక గొప్ప లక్షణాలు ఉన్నాయని, భారత దేశ అధికార వ్యవస్థ కు కూడా పునాది వేసిన ఘనత ఒక సర్దార్ పటేల్ జీ దేనని దేశ ఐక్యతకు మరియు సమగ్రతను కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని కోరారు. సర్దార్ పటేల్ జీ లేని భారతదేశాన్ని మనం చూడటానికే భయంకరంగా ఉంటుందనీ తెలిపారు.

## ఘనంగా ప్రమాణ స్వీకారం..

- టీడీపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయండి
- గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపు
- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం, నవంబరు13, ప్రభాతవార్త;**
మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పార్టీ అధిష్టానం కేటాయించిన వివిధ పదవులు చేపట్టిన నాయకుల చేత మండలంలోని మాధవరంలో ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి, యువ నేతలు ఎన్.రాకేష్‌రెడ్డి, ఎన్.రాజారెడ్డి పాల్గొన్నారు. నాలుగు మండలాల అధ్యక్షులు, గ్రామాధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. టీడీపీ పార్టీ ఆవశ్యకతకు, పార్టీ శ్రేయస్సు కోసం, క్రమశిక్షణతో, ప్రజాసేవ దృక్పథంతో కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేసిన వారు పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, పార్టీ అభివృద్ధికి, నాయకత్వ బలపాటుకు అంకితభావంతో పని చేస్తామన్నారు. మనవంతు కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వరి ంచి టీడీపీ పార్టీ సిద్ధాంతాలను కాపాడతామన్నారు. టీడీపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు, పదవులు చేపట్టిన వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు, క్లస్టర్ బూత్ యూనిట్ ఇన్‌చార్జిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో మౌలిక వసతులపై.. ప్రత్యేక దృష్టి

- : చెత్త సేకరణ సక్రమంగా జరగాలి
- : తాగునీటి సమస్య రాకుండా చర్యలు..
- : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి..
- : సచివాలయాలపై ఆకస్మిక తనిఖీలు



**కర్నూలు, నవంబర్ 13, ప్రభాతవార్త :**
గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి అంశా లపై జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు, పంచాయతీ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ అంశంపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నామని, కోసిగి, ఆదోని, ఎమ్మిగనూరు, కౌతాళం, ఆస్పరి మండలాలు చివరి స్థానాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. అన్ని మండలాల్లో చెత్త సేకరణ సక్రమంగా జరగేలా చర్యలు తీసుకోవాలని ఈవీఓఆర్డీలను ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న 63 సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను త్వరితగతిన పూర్తి చేయాలని డిపివోను ఆదేశించారు. పట్టణాల్లో కూడా పారిశుధ్య నిర్వహణ, వీధి కుక్కల వ్యాక్సినేషన్, శస్త్రచికిత్సలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకూడదని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఆలూరు వంటి ప్రాంతాల్లో నీరు సమానంగా పంపిణీ అయ్యేలా, వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వేసవిలో నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఇంకా 3033 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పెండింగ్‌లో ఉందని, గోనెగండ్ల, ఆదోని, పెద్ద కడుబూరు, ఎమ్మిగనూరు, కోడుమూరు, ఆలూరు మండలాల్లో ఎక్కువ నిర్మాణాలు నిలిచిపోయాయని కలెక్టర్ తెలిపారు. సచివాలయాల్లో సిబ్బంది హాజరు, విధుల నిర్వాహణపై ఆకస్మిక తనిఖీలు చేయాలని కలెక్టర్ ఎంపిడిఓలకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈఓ నాసర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ , హౌసింగ్ పీడీ చిరంజీవి, డిపివో భాస్కర్, పబ్లిక్ హెల్త్ ఈఈ చంద్రమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌బీసీ కాల్వలో.. విద్యార్థి గల్లంతు..!

**- గాలింపు.. చేపట్టిన పోలీసులు**

**పాములపాడు, నవంబరు 13, ప్రభాతవార్తః**
పాములపాడు మండలంలో పాములపాడు నుండి మద్దూరు గ్రామానికి వెళ్లె ప్రధాన రహదారి మధ్యలో ఉన్న ఎస్ఆర్‌బీసీ కాల్వలో వీరేష్ అనే విద్యార్థి ప్రమాదవశాత్తు కాలుజారీపడి గల్లంతు అయ్యాడు. వివరాల మేరకు పాములపాడు మండలం మద్దూరు మజరా గ్రామం కృష్ణానగర్ గ్రామానికి చెందిన వీరేష్ పాములపాడు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ సెకెండీయర్ చదువుతున్నాడు. గురువారం ఎస్ఆర్‌బీసీ కాల్వలో ప్రమాదవశాత్తు నీటిలోపడి కొట్టుకుపోయారు. విషయం తెలుసుకున్న పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు, ఫైర్ సిబ్బంది, మత్స్యశాఖ సిబ్బంది తో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు.





# నల్లమల పర్వతంలో దండకారణ్యం.. పాండవుల వనవాసం..!

- : శ్రీశైలానికి సొరంగ మార్గాలలో ప్రయాణం
- : చరిత్రగా నిలిచిపోయిన మహిమానిత్వ ఆలయాలు
- : క్రిష్ణనది తీరంలో బిల్ల కామాక్షమ్మ ఆలయం వద్ద ఓ సొరంగ మార్గం
- : ధనుశాల లింగమయ్యవద్ద అర్జునుడు వదిలిన బానానికి నీటి వనం పుష్కలం
- : చరిత్రగా నిలిచిన నల్లమల ఆలయాలపై ప్రత్యేకం..

2లో







**ఆత్మకూరు,నవంబర్13,ప్రభాతవార్త:**
మహాభారతంలో పాండవులు వనవాసం చేసే నేపథ్యంలో నల్లమల అటవీ ప్రాంతంలో చరిత్రగా చెబుకునే ఆలయాలు పురాతనమైన దేవాలయాలు సొరంగ మార్గాలు మరెన్నో ఇక్కడా కొలువు తీరాయి. శతాబ్దాల కాలం నుంచి రాజులు పరిపాలించిన నల్లమల పర్వతంలో పాండవులు దండకారణ్యంతో శ్రీశైల పుణ్యక్షేత్రానికి తరలి వెళ్లి తమ భక్తిని చాటుకునే విదంగా ఎంతో గొప్పగా చరిత్ర చెబుతుంది. అసలు పాండవులు ఎందుకు వనవాసం చేయాల్సి వచ్చింది అనే విషయం అందరికి తెలిసింది.ఈ నల్లమల అటవీ ప్రాంతంలోని పురాతనమైన ఆలయాల వద్ద ఓ ప్రత్యేక చరిత్ర గాంచి ఉందని చెప్పవచ్చు. చరిత్రలు ఉన్న నల్లమల దండకారణ్యంలో దేవతలు, దేవుళ్లు, రాజులు, రాజ్యాలు, వనవాసాలు చేసి అప్పటి చరిత్ర ఉన్న ఎన్నో విషయాలపై ప్రభాతవార్త పాఠకులకు ప్రతే ్యక కథనం.. శతాబ్దాల కాలంలో రాజులు పరిపాలించి రాజ్యాలతో ఉన్న గ్రామాలు నల్లమల ప్రాంతంలో ఎన్నో ఉనా ్నయి. చరిత్రగా చెబుకునే ఆలయాలు నేటికి రాజులను పరిపాలించే విదంగా రాజుల కోటలు సొరంగ మార్గాలు నల్లమల అడవులోనే దాగి ఉన్నాయి. ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు నదులు, సరస్సులలో ఉండే ప్రాంతాలు నల్లమలకే దక్కిందని చెప్ప వచ్చు. వనవాసం చేసేందుకు వచ్చిన 5మంది పాండవులతో పాటు దండకారణ్యంలో దాహం తీర్చుకునేందుకు అర్జునుడు తమ బాణంతో భూమిలోకి వదలడంతో వెంటనే నీటి బుగ్గలుగా బయటికి రావడంతో పాండవులు తమ దాహర్తినీ తీర్చుకోవడం జరిగిన చరిత్ర నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల పరిధిలోని నల్లమల అడవీ సమీపంలోని పాతమాడుగుల కపిలేశ్వరం గ్రామ పంట పొలాల మధ్యలో కొలువైన దనుశాల లింగమయ్య వద్ద ఓ చరిత్రను చెబుకునే విదంగా భక్తాదులు నమ్ముకుంటారు. అసలకు వర్షాలు రాని నేపథ్యంలో వరుని దేవుని



## కడప సెంట్రల్ జైలులో.. జీవిత ఖైది మృతి





**కోవెలకుంట్ల, నవంబరు 13,ప్రభాతవార్త :**
భీమునిపాడు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యాడు చైర్మన్ తెలుగుదేశం పార్టి సీనియర్ నాయకుడు, కడప సెంట్రల్ జైలులోజీవిత ఖైదిగా శిక్ష అనుభవిస్తున్న అరికట్ట చిన్నసుంకిరెడ్డి(70) గుండెపోటుతో గురువారం తెల్లవారు జామున మృతి చెందారు.ు కుర్చిలో కూర్చొనే మృతి చెందాడని జైలు వర్గాలు అంటున్నాయి. అయితే ఈయనను వెంటనే నిమ్సుకు తీసుకుని వెల్లగా అక్కడ మృతి చెందాడని అనుపత్రి వర్గాలు దృవీకరించాయి. అయిన దుత్త నరసింహారెడ్డి హత్య కేసులో ముద్దాయి 10.5.2013వ తేదిరేవనూరు పోలీసు స్టేషన్ పరిదిలో కలుగొట్ల వద్ద దుత్తల నరసింహారెడ్డి హత్య గావించబడ్డారు అహత్యకేసులు చిన్నసుంకిరెడ్డి ముద్దాయి కావడముతో18.10.2021లో ముద్దాయిలకు జీవిత ఖైదీ విదిస్తు కోర్టు తీర్పు చెప్పింది. ఈయనతో పాటు అరికట్ల సురేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి బాలస్వామి మాదిగ సుబ్బరాయుడుకు శిక్షపడగా కడప సెంట్రల్‌జైలుకు తరలించారు.అక్కడ శిక్ష పొందుతూ గురువారము ఉదయం చిన్నసుంకిరెడ్డి గుండె పోటుతో మృతి చెందారు.

**మంత్రి బిసి సంతాపము :** భీమునిపాడు గ్రామానికి చెందిన అరికట్ల చిన్న సుంకిరెడ్డి గుండె పోటుతో మృతి చెందడముతో రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి ప్రగాడ సంతాపము ప్రకటించారు. వీరి కుటుంబ సభ్యులకు ఎప్పటి లాగే తాను అండగా ఉంటానని చెప్పారు.

# అధికారం రాక ముందు ఒక మాట..వచ్చిన తరువాత ఒక మాట..!

**: అప్పులు చేసి పప్పులు బెల్లం పంచుతున్నారు.. : కూటమి పాలనలో ఏవర్గం సంతోషంగా లేదు అభివృద్ధికి వ్యతిరేకం కాదు.. పరిశ్రమలు స్థాపించి, ఉపాధి పెంచాలి..! : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ.ఈశ్వర**



**కర్నూలు, నవంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం రాక ముందు ఒక మాట వచ్చిన తరువాత ఒక మాటమాట్లాడుతున్నారని, అప్పులు చేసి పప్పులు బెల్లం పంచుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ.ఈశ్వరయ్య విమర్శించారు. గురువారం సీఆర్ భవన్ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు పీ రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలతో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో తాను అధికారం లోకి వస్తే సంపదసృష్టించి అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తరువాత ఈ 17నెలల కాలంలో రెండులక్షల 50 వేల కోట్ల రూపాయలు అప్పులు చేశారని విగుర్శించారు. అప్పులు చేసి పప్పులు బెల్లంగా పంచుతున్నారన్నారు. కడపలో జరిగిన మహానాడులో కడప స్టీల్ ప్లాంట్ ఎటువంటి అడ్డంకులు లేవు చేస్తానని హామీ ఇచ్చి ఆరు నెలలు అవుతున్నా ఒక్క అడుగుకూడా ముందుకు పడలేదన్నారు. పరిశ్రమల పేరుతో భూములు కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. విశాఖలో టీసీఎస్కు ఎకరా 19 పైసల చొప్పులు కట్టపెట్టారన్నారు. ఈ ప్రాజెక్టు వలన ఎంత మందికి ఉపాధి వస్తుందో చెప్పాలని ప్రశ్నిస్తే సమాదానం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం షిర్డిసాయి కెంపెనీకి భూములు కేటాయిస్తే వ్యతిరేకించి సీఎం నేడు అదే షిర్డిసాయి కంపెనీకి 8600 ఎకరాల భూములు ఏలా కట్టపెట్టారని ప్రశ్నించారు. భూ బ్యాంక్ పేరుతో నియోజకవర్గంకు లక్ష ఎకరాలు గుర్తించి దాంతో రియలెస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. రాజదానికి మొదట 33 వేల ఎకరాలు తీసుకుని మరో 54వేల ఎకరాలు భూసేకరణకు పూనుకోవడం దుర్మార్గమన్నారు మూడుపంటలు పండే భూములను ఇలా చేయడం వలన రాబోయో రోజుల్లో ఆహార కొరత ఏర్పడుతుందన్నారు. అమరావతిలో రైల్వే స్టేషన్‌కు 1600 ఎకరాలు, విమానాశ్రయానికి 14వేల ఎకరాలు కావాలని భూసేకరణ చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వారికి ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. మెడికల్ కళాశాలలు పీపీపీ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టపెడుతున్నారని నాడు జగన్మోహన్రెడ్డి 47 శాతం ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే నేడు చంద్రబాబునాయుడు 100శాతం ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. సామాన్య మధ్యతరగతి వారు మెడికల్ సీటు వచ్చే పరిస్థితి లేదన్నారు. విద్యాశాఖ మంత్రి అమెరికాలో చదివానని గొప్పలు చెపుతున్నారని రాష్ట్రంలో మూతపడిన 4వేల కళాశాలలు తెరిపించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రాష్ట్రలో యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. తాము అధికారంలోకి వస్తే 20లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండు సంవత్సరాల కాలంలో 8 లక్షల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పత్తి, ఉల్లి, టమోటా రైతులు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోయారన్నారు. కర్నూలు జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు కడతాననడం దుర్మార్గమన్నారు. బానకచర్ల ప్రాజెక్టు కూటమి ప్రభుత్వంకు ఏటీఎంగా ఉపయోగపడుతుందన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ 3వేలు బృతి ఇస్తామని ఇంత వరకు దాని ఊసేలేదన్నారు. కూటమి పాలనలో ఏవర్గం కూడా సంతోషంగా లేరన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను ప్రాదాన్యతా క్రమంలో పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ అధికారంలో లేని సమయంలో కర్నూలులో సుగాలీ ప్రీతీబాయి కేసు సీబీఐ ఇవ్వాలని డిమాండ్ చేసి అధికారంలోకి వచ్చిన తరువాత పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. టిడ్కో గృహాలు వెంటనే పంపిణీచేయాలని, ఎన్నికల ఇచ్చిన హామీమేరకు గ్రామీణప్రాంతాలో మూడుసెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండుసెంట్ల స్థలం పేదలకు పంపిణీచేయాలన్నారు. సీపీఐ పరిశ్రమలక వ్యతిరేఖం కాదని పరిశ్రమల పేరుతో చేస్తున్న దోపిడిని వ్యతిరేఖిస్తామన్నారు. రాబోయో రోజుల్లో కూటమి ప్రభుత్వం అవలం బిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై సమరశీల పోరాటాలు చేస్తుందని, సీఎం చంద్రబాబునాయుడు చేబుతున్న కల్లబొల్లి మాట నమ్మె పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, ఎన్ లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాథం, రామకృష్ణారెడ్డి, కారుమంచి, విరూపాక్షి కె శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కార్తీక దామోదర లక్షదీపోత్సవం జయప్రదం చేయండి

**- మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ - హాజరు కానున్న మాజీ ఉపముఖ్యమంత్రి కెఇ క్రిష్ణమూర్తి, మాజీ మంత్రి కెఇ ప్రభాకర్,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు**



**వెల్దుర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో ఈనెల17న కార్తీక దామోదర మాసాన్ని పురస్కరించుకొని ఇస్కాన్-అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంఘం, కర్నూలు పూజ్యశ్రీ రూపేశ్వర చైతన్యదాస్ ఆధ్వర్యంలో లక్షదీపోత్స వ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెదేపా సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు.పట్టణంలోని తన స్వగృహంలో గురువారం మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి కెఇ క్రిష్ణమూర్తి,మాజీ మంత్రి కెఇ ప్రభాకర్, కాల్వబుగ్గ శివసాయిబాబ,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఈ లక్షదీపోత్స వానికి భక్తులు కుటుంబసమేతంగా ఎక్కువ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు ఈ మహా పుణ్యకార్యక్రమానికి భారీగా తరలిరావాలనా ్నరు. బాలుర హైస్కూల్‌లో ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. తెదేపా నాయకులు వీరభద్రుడు, పూలరాముడు, మాజీ జడ్పీటిసి ఐజయ్య,కిట్టు,మల్లికార్జున,పరమేష్,హరి,మహేష్ పాల్గొన్నారు.

# శక్తియాప్ సేవలు సద్వినియోగం చేసుకోండి



**కర్నూలు విద్య, నవంబరు 13, ప్రభాతవార్త:** మహిళలు, విద్యార్థిని విద్యార్థులు శక్తియాప్ వినియోగించుకోవడం ద్వారా అపత్కాలంలో రక్షణ పొందవచ్చని శక్తి టీమ్ కర్నూలు సబ్ డివిజన్ సభ్యులు దేగ శ్రీనివాసులు, వై మద్దిలేటిలు అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశాల మేరకు సిఐ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లా వా ్యప్తంగా అన్నికళాశాలల యందు విద్యార్థులకు శక్తియాప్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గురువారం నగర పరిధిలో ఎక్సెల్ జూనియర్ కళాశాల కల్లూరు విద్యార్థిని విద్యార్థులకు డయల్ 112, 181, చైల్డ్ మ్యారేజస్ 1098, సైబర్ క్రైం 1930, వాట్సాప్‌యాప్ నం.799348511 వంటి వాటిపై అవగాహన కల్పిస్తు కాల్‌చేసిన, మేసెజ్ చేసిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బోగేంద్రనాథ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం



**కొత్తపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వైసీపీ మండల అధ్యక్షుడు కె సుధాకర్‌రెడ్డి రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గౌరు జనార్థన్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లెలో మొక్కజొన్న ధాన్యం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ దళారులు రైతుల వద్ద తడిచిన ధాన్యాన్ని క్వింటాల్ రూ.1400 చొప్పున అడుగుతున్నారని దీంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం త్వరగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రూ.2400ల మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. తహశీలా ్దర్ ఉమారాణికి పలు డిమాండ్లలతో కూడిన వినతిపత్రం అందజేశారు. వైసీపీ నంద్యాల జిల్లా కార్యదర్శి మహమ్మద్ గౌస్, నియోజకవర్గ వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు రహంతుల్లా, వైసీపీ బూత్ కన్వీనర్ పి నాగలక్ష్మీరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాబాష, ఎస్సీ మైనార్టీ అధ్యక్షులు గణముల పరుశురాముడు, మాజీ ఎంపీటీసీ చింతామణి శ్రీనివాస్‌యాదవ్, నాయకులు కొక్కెరంచ రవీంద్రారెడ్డి, రమేష్‌బాబు, రంగస్వామి పాల్గొన్నారు.

# కోరలు చాస్తున్న.. కల్తీకల్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నీళ్లలో విషపూరితమైన డైజోఫామ్, క్లోరోఫామ్ అనే మత్తు పదార్థాలను విచ్చలవిడిగా కలుపుతున్నారు. కల్లు డిపోలను ఏర్పాటు చేసుకుంటారు. ఇక్కడ పెద్ద ట్యాంకులను ఏర్పరిచి వాటిలో నీళ్లు నింపుతారు. కుంకుడుకాయ నురగ రావడానికి వాడుతున్నట్లు సమాచారం. ఇక ఎక్కువ మోతాదులో డైజోఫామ్, క్లోరోఫామ్ మత్తు పదార్థాలను కలిపి కల్తీ కల్లును తయారుచేస్తారంటా. ఇదివరకు సీసాల్లో కల్తీకల్లు కల్లు దుకాణాలకు సరఫరా చేసి అక్కడ అమ్మేవారు. ఇప్పుడు ప్లాస్టిక్ కవర్లలో కల్లును ప్యాక్ చేసి అమ్ముతున్నారు. పట్టణాల్లో ఒక కల్లు ప్యాకెట్ రూ.20 నుంచి రూ. 30 వరకు , గ్రామీణ ప్రాంతాల్లో రూ.15 నుంచి రూ. 20 వరకు అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇక స్పెషల్ కల్లు అని ఎక్కువ మోతాదు మందు కలిపిన కల్తీకల్లు ప్యాకెట్ రూ.30లకు విక్రయిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ ఒక్క ప్యాకెట్ తాగితే చాలు..సోయితప్పి పోతారు. ఇలా కృత్రిమంగా కల్తీకల్లు తయారీ, అమ్మకాలు బహిరంగంగా, విచ్చలవిడిగా జరుగుతుంది. ప్రాణాలు తీస్తున్న కల్తీ కల్లు..! కల్తీకల్లు పేదోళ్ల ప్రాణాలను తీస్తోంది. ఇటీవల యువకులు కూడా కల్తీకల్లు కు అలవాటు పడుతున్నారు. తక్కువ ధరకు ఎక్కువ మత్తు లభించడంతో కల్తీకల్లు వైపు మల్లుతున్నారు. కల్తీకల్లు సేవించిన కొద్ది నెలల తర్వాత నుంచి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కాళ్ల లాక్కపోవడం, కడుపులో మంటలు, తల తిప్పడం ఇలా ఒక్కొక్కటిగా సమస్య మొదలవుతుంది. ఇలా అనతి కాలంలోనే జీర్ణకోశ వ్యాధులు నరాల సంబంధిత వ్యాధులు తీవ్రతరమవుతాయి. కల్తీకల్లు తాగకుండా ఇక ఒక్క అడుగు కూడా ముందుకు వేయరు శరీరం అంత వణికి పోతుంది. పేదరికం ఒకవైపు ఖరీదైన రోగాలు మరోవైపుతో చికిత్స చేయించుకోలేక ఇంటి దిక్కు తనువులు చాలిస్తుండడంతో అనేక పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇక కళ్ళు మానేస్తే విచిత్రమైన మానసిక రోగాలతో భయభ్రాంతులకు గురయ్యేలా ప్రవర్తిస్తారు. మామూలుగా తీసుకుంటున్న ఎక్సైజ్ శాఖ అధికారులు..? కల్తీకల్లు వ్యాపారులకు ఆబ్కారీశాఖ అధికారులకు విడదీయరాని అనుబంధం ఉంటుంది అనే చర్చ ప్రజల్లో నడుస్తుంది. కల్తీకల్లు బహిరంగంగా అమ్మకాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు అటువైపున కన్నెత్తి చూడరనే విమర్శలున్నాయి. కల్తీ కల్లులో డైజోఫామ్ క్లోరోఫామ్ లాంటి మత్తు పదార్థాలు కలుపుతున్నారనేది బహిరంగ రహస్యమే. కానీ కల్తీకల్లు వ్యాపారుల నుంచి నెలనెలా భారీ మొత్తంలో ఎక్సైజ్ శాఖ అధికారులకు ముడుపులు ముట్టడంతో కల్తీకల్లు దందా యదేచ్ఛగా నడుస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆబ్కారీశాఖ అధికారులకు కల్తీకల్లు దందా ప్రధాన ఆదాయ వనరుగా మారిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్సైజ్ శాఖలో సాధారణ ఉద్యోగి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు కల్తీకల్లు ముడుపులు ముడుతున్నట్లు సమాచారం. అందుకే ఎటువంటి దాడులు చేయకుండా ఉంటారనే అపవాది మూట గట్టుకున్నారు. ఎక్సైజ్ తోపాటు స్థానిక నేతలకు ప్రతినెల వాటాలు అందుతాయన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే నిబంధనలకు విరుద్ధంగా బహిరంగంగా కల్తీకల్లు అమ్మకాలు జరిగిన పట్టించుకోవడం లేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇలా జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో విచ్చలవిడిగా కల్తీకల్లు అమ్మకాలు జరిగి అమాయకుల ప్రాణాలను తీస్తోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ అధికారులు కల్తీకల్లు పై దృష్టి సారించాల్సి న అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. మరి స్పందిస్తారో..? లేదో..? వేచిచూడాల్సిందే మరి.

# నల్లమల పర్వతంలో దండకారణ్యం.. పాండవుల వనవాసం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల భక్తాదులు పాడి పంటలు పండించే రైతన్నలు మహిమానిత్యం చిత్తశుద్ధితో ప్రార్థనాలు చేస్తే అక్కడ ఇంటికి వెళ్లిన మరుక్షణమే వరుని దేవుడి కాటక్షం వరించి పెద్దఎత్తున్న వర్షాలు పడుతాయనే నమ్మకం భక్తులో అలాగే నిండిపోయింది. అరణ్యవాసంలో పాండ వులు వచ్చే పుణ్యక్షేత్రాలలో సప్తనదుల సంగమేశ్వర ఆలయం ధనుశాల లింగయ్య నుంచి స్వరంగ మార్గంద్వారా శ్రీశైల పుణ్యక్షేత్రానికి రాజమార్గం తయారుచేసుకున్నారు. ఆప్రదేశంలో ఎప్పుడు కొనేటి లో నీటి వసతులు పుష్కలంగానే ఉంటూ కొనేటిలో కళకళాడుతుంది. మహా వృక్షాలు, మామిడి చెట్లు వనంగా మారీ ప్రతిమంగళవారం భక్తాదులు తమ భక్తిని చాటుకునేందుకు పాండ వులు వనవాసం చేసి సొరంగ మార్గంవద్ద వెలిసిన ధనుశాల లింగమయ్యకు ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. అర్జునుడు **విసిరినా బాణానికి ఆ ప్రాంతం అంతా జలమయం...** వేసవి కాలం, శీతకాలం, వర్షాకాలం అనే తేడా లేకుండా ఎప్పుడు ఆ ప్రాంతంలో అర్జునుడు విసిరినా బాణానికి ఆ ప్రాంతం జలమయంగా ఉంటుంది. పంచపాండవులు అరణ్యవాసం వెళ్లేందుకు దండకారణ్యంలో నల్లమల ప్రాంతంలో ధనుశాల లింగమయ్యకు నేటి వరకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. నమ్మకాని వమ్ము చేసుకోకుండా మహిమానిత్వంలో పూజలు చేస్తున్నారు. నల్లమల అడవులో ఉరుములు, మెరుపులు వస్తే వర్షం మొదలైందనే నమ్మకం భక్తాదులో అలాగే నిలిచిపోయింది. కొత్తపల్లి మండలంలోని చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు, ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు పూజలు చేస్తుంటారు. ఎన్నో పుణ్యక్షేత్రాలలో చరిగ్రా చెబుకునే ఈ ధనుశాల లింగమయ్య స్వామి ఒకరు.

**సొరంగ మార్గంలో బిల్లకామక్షమ్మ దర్శన భాగ్యంతో సంతాన సఫల్యం...** క్రిష్ణనది తీరంలో శ్రీశైల మహాపుణ్యక్షేత్రానికి రాజులు రహస్య మార్గాలను ఎంపిక చేసుకోని ఆ మార్గం మీదనే రాజులు పరిపాలించే దేవతాల పురాతనమైన ఆలయాలను నిర్మించుకున్నారు. చరిత్రగా చెప్పే బిల్లక్షామక్షమ్మ ఆలయం వద్ద సొరంగ మార్గంలో శ్రీశైల పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా రాజులు వెళ్లేవారని చరిత్ర చెబుతుంది. క్రిష్ణనది తీరంలో వెలసిన బిల్లక్షామక్షమ్మ దర్శనం బాగ్యం చేసుకుంటే క్రిష్ణనది తీర ప్రాంతంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు భక్తుల నమ్మకానికి అమ్మవారు దర్శనం ప్రత్యేకం ఇక్కడా పూజలు చేసుకుంటే సంతానం లేని వారికి సఫల్యం మనశాంతి లేని వారికి ఆధ్యాత్మిక జీవితం కుటుంబ సమస్యలతో నలిగి పోతున్న ఎంతో మందికి అమ్మవారి ఆశీస్సులు పుష్కలంగా వరించనున్నాయి. అమ్మవారి క్షేత్రం నుంచే రాజులు అంకాలమ్మ కోటం వరకు సొరంగ మార్గాని ఏర్పాటు చేసుకోని అక్కడి నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లే వారని చరిత్ర కారులు చెప్పడం విశేషం. నల్లమల దండకారణ్యంలో పాండవుల వనవాసం రాజులు, దేవతలు, మహాఋషులు, ఎందరో త్రీమూర్తులు వెళ్లిన రాజమార్గంలో సొరంగాలు నేటికి ఆనవాలు కనిపిస్తునే ఉన్నాయి. చరిత్రలుగా చెబుకుంటూ పోతే నల్లమలలో అనువు అనువునా పురాతనమైన ఆలయాలు అధికంగా వెలిశాయని చెప్పవచ్చు.

# కలుగోట్ల జెఎల్‌ఎంపై దాడి..కేసు నమోదు

**వెల్దుర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కలుగోట్ల గ్రామంలో జెఎల్ఎం హరినాథ్‌పై ఈనెల9న అదే గ్రామానికి చెందిన తలారి శివనాయుడు దాడి చేసినట్లు బాధితుడు వెల్దుర్తి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.ఈ సందర్భంగా బాధితుడు హరినాథ్ మాట్లాడుతూ తాను గత పదిరోజులుగా మీ కరెంటుబిల్లు కట్టమని తన విధుల్లో భాగంగా అతని ఇంటి వద ్దకు వెళ్లి చెప్పానన్నారు.దీంతో శివనాయుడు తనను దుర్భాషలాడుతూ తనను చేతులతో కొట్టాడన్నారు. అంతట అటుగా వెళ్తున్న ఫీలు అసిస్టెంట్ శ్రీనివాసులు, జెఎల్ఎం నాగమద్దయ్య మరికొంతమంది నన్ను అతని నుంచి విడిపించారన్నారు. అదేరోజు రాత్రి అతను ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న బుషింగ్ రాడ్స్ పగులగొట్టాడని దీంతో కరెంటు లేకుండా చేశాడన్నారు.ఇతనిపై కఠినచర్యలు తీసుకోవాలని తాను ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. వెల్దుర్తి ఎస్పై నరేష్ గురువారం కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# మద్యం సేవించివాహనాలు నడుపరాదు

**కోవెలకుంట్ల, నవంబరు 13, ప్రభాతవార్త ;**



మద్యం సేవించి వాహనాలను నడుపరాదని సిఐ హనుమంతునాయక్ చెప్పారు.గురువారము మండల పరిదిలోని గుంజలపాడు రహదారిలో వాహనాలను తనికీ చేశారు. తనికలోల సరైన పత్రాలు లేని వారికి జరిమాన విదించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపితే శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

# ప్రతిపక్షంలోని పోరాటంతో..స్థానిక సంస్థల ఎన్నికలకు

**- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



**ఆళ్లగడ్డ, నవంబరు 13, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డన ఎవరు ఊహించని విధంగా అభివృద్ధిచేసే విధంగా గత ప్రభుత్వం కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని కార్యకర్తలు, నాయకులు నిర్లక్ష్యం వహించకుండా ప్రతిపక్షంలోని పోరాటంతో స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధం కావాలని ఆళ ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. గురువారం స్థానిక శ్రీరాం ఫంక్షన్‌హాల్‌లో ఆళ్లగడ్డ నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీల ప్రమాణస్వీకారోత ్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిలు హాజరయి మండల, గ్రామ కమిటీలతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో నుండి పాలక పక్షాన్ని ఎదుర్కొని పాలనలోకి వచ్చినందుకు కృషిచేసిన ప్రతికార్యకర్తకు, నాయకులకు ధన్యవాదాలు అన్నారు. అలాగే ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే బూత్ కమిటీల, మండల, గ్రామ కమిటీల బాధ్యత అన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతిఒక్కరికి సముచితస్థానం లభిస్తుంది అనడానికి ఇదేనిదర్శనం అన్నారు. స్థానం లభించనివారికి పార్టీ మరో అవకాశం ఇస్తుందని ఏవరు నిరుత్సాహపడాల్సి న అవసరం లేదన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నోకేసులు ఎదుర్కొని ప్రజల కోసం ముందుకు వెళ్లడం జరిగిందని మనం అధికారంలోకి వచ్చాక ఆళ్లగడ్డ నియోజకవర్గంలో సోలార్ ప్రాజెక్టు, ఇండస్ట్రీయల్ పార్కులను తెచ్చామని అందులో ఎంతో మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అలాగే రైతులకు ఈనెలాఖరులోగ నష్టపరిహారం అందేవిధంగా చేస్తామని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను అన్నివిధాల ఆదుకుంటామన్నారు. లోకల్‌బాడీ ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నివిధాల అండగా మేముంటామని వారు తెలిపారు. పార్టీ పరిశీలకులు పవన్‌కుమార్‌రెడ్డి, ఆళ్లగడ్డ మండల కన్వీనర్ హరికుమార్‌రెడ్డి, రుద్రవరం మండల కన్వీనర్ రంగనాయకులు శెట్టి, ఉయ్యలవాడ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, చాగలమర్రి మండల కన్వీనర్ నరసింహారెడ్డి, మండల కమిటీ అధ్యక్షులు, గ్రామకమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ఉద్యమిద్దాం

**- మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్**



**ఆదోనిలీగల్, నవంబరు13, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై అందరం కలిసికట్టుగా ఉద్యమిద్దామని వైఎస్సార్సీపీ పార్టీ ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ పిలుపు నిచ్చారు. గురువారం ఆదోని పట్టణంలోని మార్కెట్ యార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో ముమ్మరంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ మాట్లాడుతూ విద్య అనేది మానవ హక్కు అని, అది కేవలం ధనవంతులకే పరిమితం కావడం సరికాదన్నారు. పేద విద్యార్థులు చదివి ఎదగాలన్న ఆశతో ఉన్నారని, కానీ ఈ కూటమి ప్రభుత్వ విధానాలు వారి కలలను బూడిద చేస్తున్నాయన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా విద్యార్థుల ఆశలపై గాయపడే విధంగా పాలన చేస్తే ప్రజలు ఇక మౌనం వహించరని హెచ్చరించారు. విద్యార్థుల కన్నీళ్లు కూటమి ప్రభుత్వానికి పట్టవన్నారు. పీపీపీ విధానాన్ని రద్దు చేసి ప్రజా విద్యావ్యవస్థను కాపాడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెడికల్ కాలేజీల నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ప్రస్తుత సీఎం మాత్రం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వం కావునా తప్పకుండా ప్రైవేట్‌పరం కానివ్వమన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఫయాజ్ అహ్మద్, మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి, వైస్ చైర్మన్ ఎంఎంజీ గౌస్, నరసింహులు, కౌన్సిలర్లు మొంబటి స్వామి, భాస్కర్, బాలాజీ, చలపతి, మల్లి, ఇంతియాజ్, రహీం, సనాత్ ఇక్బాల్, అశోక్, ఆనంద్, గోవిందు, రామలింగేశ్వరయాదవ్, ఎరుకల లక్ష్మి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏసోబు, సాబీర్, రాష్ట్ర అంగన్‌వాడీ కార్యదరి ్శ శ్రీలక్ష్మీ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదోనిలో 17 మంది ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్లు



**ఆదోనిలీగల్, నవంబరు13, ప్రభాతవార్త;** డివిజన్ కేంద్రమైన ఆదోనిలో 17 మంది ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్లు మున్సిపాలిటీ పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణ గావించారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణ తెలిపిన వివరాల మేరకు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి యూపీ, కేరళ, తమిళనాడు, నార్త్ ఈస్ట్‌లతో పాటు పలు రాష్ట్రాల నుంచి 17 మంది ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్లు మున్సిపాలిటీకి చెందిన వివిధ పనులపై ఆరా తీశారు. మిగిలిన కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించి వివిధ పనులపై దృష్టి సారించారు. తమను ఐఏఎస్ ట్రైనీ సివిల్ సర్వెంట్‌లు అని అంటారని, మూడు రోజులపాటు ఈ ట్రైని సివిల్ సర్వెంట్‌ల శిక్షణ నిమిత్తం ప్రభుత్వం పంపినట్లు వారు తెలిపారు. వీరికి ఆదోనిలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సౌకర్యాలు కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో ట్రైనీ ఆఫీసర్లతో పాటు మున్సిప్ ఇన్‌చార్జి కమిషనర్ నాషీర్, హెల్త్ ఆఫీసర్ డా.సందీప్, డీఈ గోపీనాథ్, టౌన్ ప్లానింగ్ అధికారి బాలమద్ది, మున్సిపాలిటీ సిబ్బంది ఉన్నారు.

# హొన్నూరు కొట్టాల గ్రామానికి తాగునీటి సరఫరాను సక్రమంగా అందించండి

**హొళగుంద, నవంబరు13, ప్రభాతవార్త;**



హొళగుంద మండల పరిధిలోని హొన్నూరు కొట్టాల గ్రామానికి మంచినీటిని సక్రమంగా అందించాలని గ్రామస్తులు కోరారు. గురువారం గ్రామస్తులు ప్రభాతవార్తతో మాట్లాడుతూ హొన్నూరు కొట్టాలలో మూడు గ్రామాలకు నీటి సరఫరా చేసే మంచినీటి బోరు వద్ద పైపు లీకేజీ కావడం వల్ల గ్రామానికి సక్రమంగా నీరు రావడం లేదని గ్రామస్తులు తెలిపారు. మంచినీటి బోరు నుంచి లీకేజీ నీరు పొలాల్లోకి చేరి పంట నష్టం జరుగుతుందని రైతులు తెలిపారు. సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే మంచినీటి పైపులైన్‌కు మరమ్మతులు చేసి గ్రామానికి మంచినీటి సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధం పడకేసిందని, పారిశుద్ధ్యాన్ని తొలగించే నాథుడే కరువయ్యారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే హొన్నూరు కొట్టాలలో ముళ్లకంప చెట్ల మధ్య ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చిన్నపాటి గాలి, వానకు ఆగిపోవడంతో గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోతుం దన్నారు. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న ముళ్ల కంపలను తొలగించి విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చూడాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వాసుపత్రిని తనిఖీచేసిన ఎమ్మెల్యే భూమా

**ఆళ్లగడ్డ, నవంబరు 13, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి 50 పడకల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. గురువారం ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డలో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలన్నది స్వర్గీయ మాజీ మంత్రి శోభానాగిరెడ్డి ఆశయమన్నారు. ఆమె ఆశయ సాధనలో భాగంగా 50 పడకల ఆసుపత్రి పూర్తి అయిందన్నారు. ఈనెలాఖరులో పెద్ద ఎత్తునప్రారంభోత్సవం నిర్వహిస్తామని అలాగే నా పిరియడ్‌లోనే వందపడకల ఆసుపత్రికిగా అభివృద్ధి చేసి అన్నివిధాల ప్రజలకు వైద్యం అందేవిధంగా చేస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సుజాత, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# గ్రంథాలయాల సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**- గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వర్‌రెడ్డి**

**గడివేముల, నవంబరు13, ప్రభాతవార్త;** గ్రంథాలయాల సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ (శుక్రవారం) నుంచి నుంచి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ప్రారంభమవుతున్నట్లు చెప్పారు. గ్రంథాలయ వారోత్స వాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈనెల 14న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు-బాలల దినోత్స వం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించడం, 17న ఆటల పోటీలు, 18న పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19న స్వర్గీయ భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం, 20న గ్రంథాలయ వారోత్స వాలు ముగింపు వేడుకలు ఉంటాయన్నారు. వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. కావునా గ్రంథాలయ పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొని గ్రంథాలయ వారోత్స వాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు



**రుద్రవరం, నవంబరు 13, ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో భాగ్యలక్ష్మీ అన్నారు. గురువారం మండలంలోని ఆర్ నాగులవరం గ్రామ సచివాలయాన్ని ఆమె తనిఖీచేశారు. ఈతనిఖీలో ఆమె మాట్లాడుతూ సచివాలయంలోని పలు రికార్డులను పలు సర్వేలు తనిఖీచేసి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. సిబ్బంది సమయపాలన పాటిస్తు తమ అవసరాల కొరకు సచివాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలు త్వరగా పరిష్కరించాలన్నారు. ఈమె వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# హొళగుంద మండల అభివృద్ధికి కృషి చేయండి



**హొళగుంద, నవంబరు13, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో పూర్తిగా వెనుకబడిన హొళగుంద మండల అభివృద్ధికి కృషి చేయాలని హొళగుంద టీడీపీ యువ నాయకుడు మంజునాథ్‌గౌడ్ కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును కోరారు. ఈ మేరకు గురువారం ఆదోని పట్టణంలోని టీడీపీ ఇన్‌చార్జి మీనాక్షినాయుడు నివాసంలో కర్నూలు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. మంజునాథ్‌గౌడ్ మాట్లాడుతూ హొళగుంద మండలం పూర్తిగా అధ్వానంగా తయారైన ధణాపురం-హొళగుంద రోడ్డును పట్టించుకునే నాథుడే లేదన్నారు. ఈ ప్రాంతం వెనకబడిన ప్రాంతమని, రోడ్లు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అభివృద్ధి లేక చాలా నష్టపోతున్నామన్నారు. మండల అభివృద ్ధికి కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే టీడీపీ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటామన్నారు.

# నూతన అధ్యక్షుడికి ఘనస్వాగతం

**మహానంది, నవంబరు 13, ప్రభాతవార్త:**



నియోజకవర్గం మహానంది మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కంచర్ల శివశంకర్ చౌదరికి బుక్కాపురం గ్రామంలో గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. గురువారం గ్రామానికి చెందిన కంచర్ల శివశంకర్ చౌదరిని ఆత్మకూరు పట్టణంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహానంది మండల టీడీపీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామస్థులు వేమూరు కేశవరావు, యర్రగుంట్ల శ్రీనివాసులు, కుప్పాల సాయిబాబా, మారెడ్డి జయరాముడు, హరిప్రసాద్ చౌదరి, సతీష్, పెద్ద పుల్లయ్య, గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోకి ఊరేగింపుగా తీసుకెళ్లారు.

# శ్రీశైలం నియోజకవర్గంలో ప్రజా స్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుపుకుందాం..!

: బాధ్యతగా రాజకీయంలో పనిచేసే వారికి విలువ ఇస్తా.. : ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు నియోజకవర్గ ప్రజలకు అందిస్తా.. : త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కాండి : శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి



**ఆత్మకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త :** త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడే ప్రతినాయకుడిని, కార్యకర్తను దేవుళ్లుగా చూసుకునే విధంగా ముందుంటానని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎండబ్ల్యు హాల్‌లో జరిగిన నియోజకవర్గ కమిటి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో ప్రజా స్వామ్యబద్ధంగ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. రంగులు మారే రాజకీయ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని వివరించారు. నియోజకవర్గంలో మా కుటుంబాని ఆదరించి మాపై చూపిస్తున్న ప్రేమ ఆదారభిమానలను నియోజకవర్గ ప్రజలకు ఎల్లావేళాల ఉంటాయని తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడుతూ సేనికుల్లా పనిచేసే ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలకు పెన్షన్లు, ఇతర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను అన్ని పార్టీలకు అతీతంగా కులం చూడం, మతం చూడం అంటూ సమానత్వంగా సంక్షేమ పథకాలు అందించే విధంగా కూటమి పరిపాలన కొనసాగుతుందని తెలియజేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న తాజా రాజకీయాల పరిణామాల దృష్ట్య వైసిపి పాలనలో ప్రజలకు మోస పూరితమైన వాగ్దానాలు చేయడంతోనే ప్రజలు ఈరోజు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని వివరించారు. విద్యా, వైద్యం, పేరుతో గత వైసిపి ప్రభుత్వంలో పేద ప్రజలను దోపిడి చేసిన చరిత్ర వైసిపి ప్రభుత్వానికి దక్కిందని గుర్తు చేశారు. సచివాలయ నిర్మాణాలలో గత ఐదేళ్ళలో రాని పెండింగ్ బిల్లులు కూటమి ప్రభుత్వం చెల్లింపు చేయడం గౌరవించదగ విషయమని అన్నారు. మెడికల్ కళాశాల ప్రవేటీకరణ పేరుతో వైసిపి పార్టీ కూటమి ప్రభుత్వం బురదచల్లె వ్యవహారం మానుకోవాలని వివరించారు. నేను చేసే రాజకీయంలో క్రమశిక్షణ, విలువ గౌరవంగా ఉన్న వాలనే నా వెంటా రాజకీయానికి అవకాశం కల్పిస్తానని తెలిపారు. పార్టీలో ఉంటూ క్రమశిక్షణ తప్పితే తప్పనిసరిగ్గా గాడిలో పెట్టాల్సిన పరిస్థితి ఉంటుందని చెప్పారు. ఏదిఏమైనప్పటికి శ్రీశైలం నియోజకవర్గంలో మా కుటుంబంపై చూపించిన ఆదారభిమానాలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ ప్రజల కోసం విద్య, సంక్షేమం, అబివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వంలో నన్ను ఎంఎల్ఏగా విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు.

## ఎంపిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**పత్తికొండ, నవంబరు 13, ప్రభాతవార్త :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎంపిపి నారాయణదాసు ఆధ్వర్యంలో 15వ వార్డు కలుపెట్ట వీధిలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతు పేద విద్యార్థులు ఉన్నతమైన వైద్య విద్యను నేర్చకొని ఉన్నస్థాయిలో నిలపాలనే ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటే కూటమి ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డికి మంచి పేరు వస్తుందనే ఉద్దేశ్యంతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు అడుగులు వేస్తుందని ఆ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కోటి సంతకాల సేకరణ నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు తెలుపుతూ సంతకాల సేకరణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వైసిపి నయకులు గూడు సయిబు, నభి, వెంకటేష్, రమంజి, వీరా, బబుల్, వైసిపి మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## రాష్ట్ర తైక్వాండోకు ఎంపికైన క్రీడాకారులకు అభినందన




**కర్నూల్ హాస్పిటల్, నవంబర్13, ప్రభాతవార్త :** కర్నూల్ లో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో చిక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అభినందన కార్యక్రమం జరిగింది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ అభినందనలు తెలిపారు. హైదరాబాద్ స్కూల్ తరపు నుండి గోల్డ్ 2,సిల్వర్ 2, బ్రాంచ్ 6 సాధించారని తెలియజేశారు. అందులో కేశవ్ గోల్డ్, నేహా గోల్డ్ ,తోసిఫ్ సిల్వర్, అజీజ సిల్వర్ మెడల్స్ సాధించి స్టేట్ లెవెల్ కాంపిటీషన్ కు ఎన్నిక అయినట్లు తెలిపారు. పథకాలను సాధించిన క్రీడాకారులను కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ ప్రత్యేకంగా అభినందిస్తూ ఈనెల 15 ,16 తేదీలలో కాకినాడలో జరగబోయే స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో కూడా చక్కగా ఆడి తమ స్కూల్ కి తల్లిదండ్రులకు కోచ్ బి.వెంకటేశ్వర్లు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. స్కూల్ ప్రిన్సిపాల్ రాఘవ లక్ష్మి మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 72వ సహకార సంఘాల వారోత్సవాల పోస్టర్‌ను అవిస్కరించిన కలెక్టరు



**నంద్యాల, నవంబరు 13, ప్రభాతవార్త ప్రతినిది :** 72వ అఖిల బారత సహకార వారోత్స వాల పోస్టర్ జిల్లా కలెక్టరు రాజకుమారి అవిస్కరించారు. గురువారము కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్సు వీడియో హాల్లో 72వ అఖిల భారత సహకార వారోత్స వాల పోస్టర్‌రుకలెక్టరు రాజకుమారి అవిస్కరించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అదికారి రాంనాయక్ జిల్లా సహకార అదికారి రామాంజనేయులు పాల్గొన్నారు.

## రైతులు ప్రమాదాలనివారణకు విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి



**పగిడ్యాల, నవంబరు 13,ప్రభాతవార్త :** రైతులు ప్రమాదాల నివారణకు స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సమాచారం అందిస్తే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామనీ ట్రాన్స్‌కో ఎఈ క్రాంతికుమార్ తెలిపారు. గురువారం ట్రాన్స్‌కో ఏఈ మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న పంటను కోతమిషన్‌తో నూర్పిడి చేస్తున్న నేపథ్యంలో మిషన్ ఎత్తుగా వుండటంతో డ్రైవర్ అజాగ్రత్తకారణంగా విద్యుత్ స్థంబాలకు తగిలి కూలిపోవడం, మిషన్ విద్యుత్ తీగలకు తగలడంతో స్పార్క్‌రావడం తరచుగా జరగడంతోపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం నెలకొంటుందన్నారు. ఇటీవల ముచ్చుమర్రి, పగిడ్యాల, ప్రాతకోట గ్రామాలలో తృటిలో ప్రమాదలు తప్పాయన్నారు. కావున రైతులు కోతమిషన్ ద్వారా మొక్కజొన్న పంటను నూర్పిడి సమయంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సమాచారం అందిస్తే కొంత అంతరాయం ఏర్పడినా విద్యుత్ సరఫరా నిలిపేస్తామన్నారు. మొక్కజొన్న పంటకోతపూర్తైన అనంతరం విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. కావున ప్రమాదాలకు తావులేకుండా ముందుగా రైతులు 9550313077, 9000871570, 9440813375, 8712625731 సెల్‌నంబర్లకు సమాచాం అందిస్తే విద్యుత్ సరఫరా నిలిపేస్తామన్నారు. ప్రమాదాల నివారణకు ముందుజాగ్రత్తగా సమాచారం అందించాలనీ ట్రాన్‌కో ఎఈ క్రాంతి కుమార్ రైతులను కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా శ్రీ భక్త కనకదాస్ 538 జయంతి వేడుకలు



**హొళగుంద, నవంబరు13, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శ్రీశ్రీ భక్త కనకదాస్ 538వ జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ మాట్లాడుతూ విద్యార్థులు మహనీయుడు శ్రీ భక్త కనకదాసును ఆదర్శంగా తీసుకుని, వచ్చే రోజుల్లో సమాజానికి ఉపయోగపడేవిధంగా ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. అలాగే డాక్టర్ భరత్‌కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ దశ చాలా కీలకమైన దశ అని, ఇంటర్మీడియెట్‌లోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. సమాజానికి, దేశానికి ఉపయోగపడేవిధంగా తయారు కావాలని పిలుపునిచ్చారు. మాదాసి కురువ సంఘం గౌరవాధ్యక్షులు కాలిక ప్రసాద్, సలహాదారుడు కోగిలతోట శేషప్ప, డా.రామంజి, ఈసా, చిదానంద, ఈరప్ప, పంపాపతి, దిడ్డి వెంకటేష్, కాకి పక్కిరప్ప, కృష్ణయ్య, జాకీర్, లక్ష్మన్న, మంజు, సీఐటీసీ నాగరాజజ్, గర్జప్ప, ఆనంద్, కృష్ణవేణు, ఎండీహళ్లి సర్పంచ్ సుధాకర్, సంఘం నాయకులు ఎస్.కె.గిరి, గాదిలింగప్ప, మల్లయ్య, గాది, రాంకోటి పాల్గొన్నారు.

## నేటి నుంచి గూడూరులో 58వ గ్రంథాలయ వారోత్సవాలు



**గూడూరు,నవంబర్ 13, ప్రభాతవార్త :** మండల కే ంద్రమైన గూడూరులో ఈ నెల 14వ తేది నుంచి 58వ గ్రంథాలయ వారోత్స వాలనున నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు కవితాబాయి నేడొక ప్రకటనలో తెలిపారు. బాలల దినోత్సవ కార్యక్రమాలతో పాటు గ్రంథాల వారోత్స వాలను నిర్వహిస్తున్నామని, 15వ తేదిన పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులకు సంస్మరణ, 17న యోధుల గురించి ప్రసంగాలు, 18న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న గ్రంథాలయ ముగింపు వారోత ్సవాల సందర్భంగా పోటీలల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నామన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**తుగ్గలి, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు తెలిపారు. గురువారం జరిగిన సమవేశంలో ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అతి తక్కువ కాలంలోనే అభివృద్ధి, సంక్షేమంతో కూడిన సుపరిపాలన అంధించారన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసిపి నాయకులకు నిద్రపట్టక ప్రజలను తప్పుదోవ పట్టించే దిశగా కూటమి ప్రభుత్వంపై ఏదో ఒక రకంగా బురదజల్లే కార్యక్రమాఆలు చేపడుతున్నారని ఆయన విమర్శించారు. మండల టిడిపి అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడును, జొన్నగిరి గ్రామకమిటీ అధ్యక్షుడు లక్ష్మణస్వామి, జొన్నగిరి గ్రామ కమిటీ జనరల్ సెక్రటరీ వారది రాజేంద్రలను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ఓబులేష్,మండల ఉపాధ్యాక్షుడు వెంకటరాముడుచౌదరి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ. హోటల్ మల్లి, జయరాముడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గృహా నిర్మాణాలను వేగవంతం చెయ్యండి



**క్రిష్ణగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త :** గృహా నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ పి.డి చిరంజీవి అన్నారు.గురువారం రోజు మండలపరిదిలోని చుంచు ఎర్రగుడి, కంభాలపాడు గ్రామాల్లో గృహా నిర్మాణాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని వారు ఈనెల 31వ తేది లోపల ఇండ్లకు అప్లయ్ చేసుకోవాలన్నారు. పి.యమ్.జి.యస్.వై క్రింద ఒక్కో ఇంటికి 1,60,000 వేలకు ఇస్తారన్నారు.గ్రామంలో ఎవ్వరు ఇండ్లు లేకుండా ఉండకూడదన్నారు.గతంలో గృహాలు మంజూరు అయిన వారికి ఇండ్లు రావు అన్నారు. కనుక ప్రజలు గమనించి ఇంటి నిర్మాణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.హౌసింగ్ డి.ఈ ఆదినారయణ, యం.పి.డి.ఓ మెహన్‌కుమార్, హౌసింగ్ ఏ.ఇ శివరాముడు,వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహార్ పాల్గోన్నారు.

## తేలుకాటుతో విద్యార్థిని మృతి



**ఎమ్మిగనూరు రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :** తేలుకాటుతో విద్యార్థిని మృతి చెందిన సంఘటన దైవందిన్నె గ్రామంలో జరిగినది.గురువారం మండల పరిధిలోని దైవందిన్నె గ్రామానికి చెందిన కురువ శేఖర్, శకుంతల దంపతులకు పెద్ద కుమార్తె సరస్వతి ఎనిమిదో క్లాస్ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదవుతున్నది. పొలంలో పత్తి వేరుతుండగా తేలుకాటు కు గురైంది అదే గ్రామంలో నాటు వైద్యం చేశారు. తగ్గక పోవడంతో గురువారం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలో మృతి చెందినట్లు గుర్తించారు.కుటుంబ సభ్యులు లభో దిభో అంటూ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న తెదేపా గ్రామ నాయకులు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మట్టి ఖర్చులకు ఐదు వేల రూపాయలు అందించారు. రామాంజనేయులు, రామచంద్ర ఆంజనేయులు కృష్ణ చెవిటి రామాంజనేయులు నజీర్ భాష తిమ్మప్ప వీఆర్వో వెంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రత పట్ల విద్యార్థులు శ్రద్దవహించాలి



**కర్నూలు విద్య, నవంబరు 13, ప్రభాతవార్త:** వ్యక్తిగత శుభ్రత పట్ల విద్యార్థులు శ్రద్ద వహించాలని ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి అన్నారు. గురువారం క్లస్టర్ యూనివర్శిటిపరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ వేస్ట్ టు కంపోస్టు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత సమాజ నిర్మాణం జీరో వేస్ట్ మొదలైన విషయాలపై విద్యార్థులకు మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్ విజయ్‌కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. తడిచెత్త పొడిచెత్త హానికరమైన చెత్తగా చెత్తను విడి విడిగా వేయాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ జే హేమంత్ మాట్లాడుతూ వాష్ కార్యక్రమం పట్ల విద్యార్థులకు వివరించారు. ఎ.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఫ్యాషన్ కాకుండా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో సరైన శుభ్రతన పాటించాలన్నారు. మహిళా సాధికారత విభాగం అధ్వర్యంలో మహిళా అధ్యాపకులు అమ్మాయిలు ఏవిధమైన పరిశుభ్రత పాటించాలో ఆరోగ్యం పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థినులకు వివరించారు. కళాశాల ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.ఫకృన్నీసా, డా.సోమశేఖర్, మెహర్ జహాన్, డా.మసూద్ వలి, డా.దివాకర్ దిశ్యాంశు, మార్కండేయ ఆచారి, మీనాక్షి, డా.రోషన్న పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.2లక్షల భీమా చెక్ పంపిణి



**నందికొట్కూరు, నవంబరు 13, ప్రభాతవార్త:** మిడుతూరు మండలం మాసాపేట గ్రామానికి చెందిన ప్రసాద్‌కు గార్గేయపురం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అన్వర్‌బాష రూ.2 లక్షల భీమా చెక్‌ను అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో మేనేజర్ మాట్లాడుతు గార్గేయపురం గ్రామీణ బ్యాంక్‌లో ఎం. మునెమ్మ ఖాతాదారాలిగా ఉంటూ ఆమె ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (పిఎంజేజేబివై) కింద సంవత్సరానికి రూ.436లు ఇన్సూరెన్స్ చెల్లించిందని, అయితే ఆమె ఇటీవలే గుండెపోటుతో అకస్మిక మృతి చెందిందని ఆయన తెలిపారు. దీంతో నామినిగా ఉన్న ఆమె భర్త ఎం.ప్రసాద్‌కు భీమా రూ.2 లక్షలు చెక్‌ను అందజేశామని మేనేజర్ తెలిపారు. నందికొట్కూరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ నాగార్జున, రియాజుద్దీన్, ఎస్ఎస్‌టి సంస్థ పీడీ ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రజల చేతిలో ప్రభుత్వం



**పాములపాడు, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రజల చేతిలో ప్రభుత్వం అనే కార్యక్రమంపై ఎంపీడివో చంద్రశేఖర్, సర్పంచ్ చంద్రారెడ్డి, డిప్యూటి ఎంపీడిఓ సులోచనలు చెలిమిల్ల గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడిఓ ప్రజలకు ప్రజల చేతిలో ప్రభుత్వం కార్య క్రమంపై వివరించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 130 సేవలు ప్రభుత్వం నుండి ప్రజలు పొందవచ్చన్నారు. వాట్సాప్ ద్వారానే ప్రజల సమస్యలను ప్రభుతా ్వనికి తెలియపరిచి అన్నిరకాల సేవలు పొందవచ్చని తెలియపరిచారు. ఈఅవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణప్రియ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మరోసారి అవుకు మండల క్లస్టర్ ఇంచార్జీగా అరుణ్‌కుమార్ నాయక్



**అవుకు రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త:** అవుకు మండల క్లస్టర్ ఇంచార్జీగా అరుణ్‌కుమార్ నాయక్ మరోసారి ఎన్నికయ్యారు. గురువారం బనగానపల్లె పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు నటేష్ చౌదరి అధ్యక్షతన క్లస్టర్, బూత్, యూనిట్ ఇంచార్జీల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా క్లస్టర్, బూత్, యూనిట్ బూత్ వ్యవస్థ ఎంతో సమర్థవంతంగా పనిచేసిందనే కారణాన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ సారథ్యంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పిలుపుమేరకు గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరోసారి క్లస్టర్ ఇంచార్జీగా అవకాశం కల్పించిన రాష్ట్రమంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి అరుణ్‌కుమార్ నాయక్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రంధాలయ వారోత్సవాలు



**ఆళ్లగడ్డ, నవంబరు 13, ప్రభాతవార్త :** గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నేటి నుండి 20వ తేది వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత ్సవాలు నిర్వహిస్తున్నామని ఆళ్లగడ్డ గ్రంథాలయ అధికారిణి అరుణ కుమారి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 14న గ్రంథాలయ ప్రారంభోత ్సవంతో పాటు బాలల దినోత ్సవం, 15న పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్ఆర్ రంగనాథన్, కీ.శే.పాత్రి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్యలను స్మరించుకోవడం, 17న మన రాష్ట్రంలో స్వాతంత్ర్య పోరాటంపై ప్రముఖుల పాత్రపై ప్రసంగాలు, 18న విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ క్విజ్ పోటీలు, 19న మహిళా దినోత ్సవం, మహిళా సాధికారతపై చర్చా, 20న అక్షరాస్యత దినోత్సవం, డిజిటల్ లైబ్రరీల వినియోగంపై దోరణి స్వీయపఠనం, జాతీయ గ్రంథాలయ వారోత ్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. అన్నివర్గాల వారు ఈవేడుకల్లో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## గ్రంధాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి



**రుద్రవరం, నవంబరు 13, ప్రభాతవార్త:** గ్రంథాలయ సంస్థ కర్నూలు వారి ఆధ్వర్యంలో నేటి నుండి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత ్సవాలు రుద్రవరంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో నిర్వహిస్తున ్నట్లు గ్రంథాలయ అధికారి జి.శౌరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 14 గ్రంథాలయ వారోత ్సవాల ప్రారంభంతో పాటు బాలల దినోత్సవం, 15న పుస్తకప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన, పుస్తకపఠన కార్యక్రమం ఉంటుందన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన ్న ప్రముఖులను స్మరించుకోవడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల పలు వక్తల ప్రసంగాలు, 17న మన రాష్ట్రంలో స్వాతంత్ర్య పోరాటంపై ప్రముఖుల స్వాతంత్ర్య సమరయోధుల ప్రసంగాలు ఉంటాయన్నారు. 18న స్వాతంత్ర్య ఉద్యమంపై విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ, క్విజ పోటీలు, 19న మహిళా దినోత ్సవం, మహిళా సాధికారతపై చర్చా కార్యక్రమాలు, 20న అక్షరాస్యత దినోత ్సవం, డిజిటల్ లైబ్రరీల వినియోగంపై దోరణి స్వీయపఠనం (ఐలవ్ రీడింగ్) అనే గౌరవపదమైన కార్యక్రమం జాతీయ గ్రంథాలయ వారోత ్సవాల ముగింపు కార్యక్రమాలుంటాయన్నారు. అన్నివర్గాల వారు ఈ వేడుకల్లో స్వచ్ఛదంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గాజులదిన్నె ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు 21 నుంచి సాగు నీరు విడుదల చేయాలి



**గోనెగండ్ల, నవంబరు 13, ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు కింద రబీలో సాగు చేసుకుంటున్న ఆయకట్టు రైతులకు ఈనెల 21వ తేది నుంచి సాగు నీరు విడుదల చేయాలని జీడీపీ ఆయకట్టు రైతుల సాగునీటి సంఘం సభ్యులు తీర్మాణం చేశారు. గురువారం గాజులదిన్నె ప్రాజెక్టు కార్యాలయం నందు సాగునీటి సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ఇరిగేషన్ డీఈ సుబ్బరాయుడు, ఏఈ మహమ్మద్ ఆలీ,జీడీపీ ఆయకట్టు సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లికార్జున గౌడ్ హాజరయ్యారు.ప్రాజెక్టులో ఎన్ని టీఎంసీల నీరు ఉన్నాయి. ఎన్ని ఎకరాలకు ఈ ఏడాది సాగునీరు అందిస్తారు. కుడికాలువ కింద ఎంత సాగు చేయాలి. ఎడమ కాలువ కింద ఎంత సాగు చేయాలి అని అధికారులు సాగునీటి సంఘం సభ్యులు చర్చలు కొనసాగించారు. సాగునీరు పంటలు పూర్తిగా చేతికి అందే వరకు సాగునీటి విడుదల చేయాలని సాగునీటి సంఘం సభ్యులు కోరారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 3.9 టీఎంసీ నీరు ఉందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టులో నీరు సంవృద్ధిగా ఉందని నీటికి ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతమే ధ్యేయం

**- అధ్యక్షులు కంచర్ల శివ**



**మహానంది, నవంబరు 13, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలంలో తెలుగు దేశం పార్టీ బలోపేతమే ధ్యేయమని టిడిపి మండల అధ్యక్షులు కంచర్ల శివశంకర్ చౌదరి అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మహానంది మండల టీడీపీ అధ్యక్షులుగా బుక్కాపురం గ్రామానికి చెందిన కంచర్ల శివశంకర్ చౌదరిని, మండల క్లస్టర్ ఇంచార్జీగా చంద్రమౌళీశ్వర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈసందర ్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో తెలుగుతమ్ముళ్ళ అభివృద్ధికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, కెసి కెనాల్ ప్రాజెక్టు డైరెక్టర్ బన్నూరు రామలింగారెడ్డిల అండదండలతో కృషిచేస్తానని తెలిపారు. ఈఅవకాశమిచ్చిన అందరి నమ్మకాన్ని నేరవేరుస్తానని తెలిపారు. స్థానిక నాయకులు, మండల తెలుగుయువత అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లిఖార్జున, లక్ష్మీనారాయణ యాదవ్, వడ్డే కైలాష్ పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- ఎంపీడీఓ వరలక్ష్మి**



**హోలహర్వి, నవంబరు13, ప్రభాతవార్త;** సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ వరలక్ష్మి హెచ్చరించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జేఎస్‌డబ్ల్యూ, వాట్సాప్ ఇంటింటి సర్వే తదితర అంశాలపై సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జేఎస్‌డబ్ల్యూ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాలను, సేవలను తెలుసుకోవడానికి ప్రభుత్వం వాట్సాప్ యాప్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వాట్సాప్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఇంటింటి సర్వే కూడా వేగవంతం చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొంతమంది సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. విదుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉదో ్యగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఓంప్రకాష్, ఆయా గ్రామాల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను పరామర్శించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి

**- కార్యకర్తలకు అండగా ఉంటాం - పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి**



**మంత్రాలయం, నవంబరు 13, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన టీడీపీ పార్టీ కార్యకర్తలు ఉలవ లక్ష్మన్న, ఎం.సి.లక్ష్మన్న అనారోగ్యంతో రాయచూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కర్నూలు జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి రాయచూరుకి వెళ్లి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను పరామర్శించారు. వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యకర్తలకు ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమరనాథ్‌రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## కూరగాయలను రైతు బజార్ లోనే అమ్ముకోవాలి



**కర్నూలు అర్బన్, నవంబర్ 13, ప్రభాతవార్త :** రైతు సోదరులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతుబజార్ కు తీసుకొచ్చి అక్కడే అమ్ముకోవాలని హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ శివకుమార్ నందనపల్లె, నూతనపల్లె, పర్దెంపాడు, భూపాల్ నగర్, మిలిటరీ కాలనీ తదితర గ్రామాలను సందర్శించి రైతులకు సూచించారు. రైతులతో సమావేశమై, దళారుల చేత మోసపోకుండా నేరుగా రైతు బజార్ కు వచ్చి తమ ఉత్పత్తులను విక్రయించాలని తెలిపారు.వినియోగదారులు సరసమైన ధరలకు కూరగాయలను కొనుగోలు చేసే విధంగా రైతులను రైతు బజార్‌లకు తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులు తాము పండించిన పంటలకు తగిన ధర పొందేలా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని శివకుమార్ పేర్కొన్నారు.అలాగే వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులో లభిస్తాయని, అలాగే ధరలు కూడా నియంత్రణలో ఉంటాయని తెలిపారు. ఈ విధంగా వ్యవహరించడం వలన మధ్యవర్తుల జోక్యం తగ్గి, రైతులకు సరైన ధర లభించడంతో పాటు వినియోగదారులు కూడా లాభపడతారని శివకుమార్ రైతులకు తెలిపారు.

## అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- పీడీ శ్రీధర్‌రెడ్డి**



**రుద్రవరం, నవంబరు 13, ప్రభాతవార్త:** వెలుగు సిబ్బంది అవినీతికి పాల్పడితే కఠినచర్యలు తప్పవని వెలుగు పీడీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో చాగలమర్రి, ఆళ్లగడ్డ, శిరివెళ్ల, రుద్రవరం మండలాలకు చెందిన వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పొదుపు గ్రూప్ సభ్యులు ఫేస్‌యాప్ విధానాన్ని అమలుచేస్తునా ్నమన్నారు. తద్వారా ప్రతి సభ్యురాలు ఏ గ్రూప్‌లో ఉందో ఎక్కడ సమావేశాలు నిర్వహిస్తున్నారో తెలుస్తుందన్నారు. వెలుగు సిబ ్బంది సంఘాలకు సమావేశాలు నిర్వహించి సభ్యులకు లోన్లు ఇచ్చేందుకు నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. వెలుగు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. విధుల పట్ల సమయపాలన పాటించకుండా విధులకు గైర్హాజరైనట్లయితే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. వెలుగుసిబ్బంది ఎక్కడైనా అవినీతికి పాల్పడినట్లు అరోపణలు వస్తే అటువంటి వారిపై కేసులు నమోదుచేసి విధుల నుండి తొలగిస్తామనా ్నరు. ముఖ్యంగా విఓఏలు పొదుపు గ్రూప్ సభ్యులకు బ్యాంకు నుండి రుణాలు ఇప్పించేసమయంలో వారి వద్ద నుండి అక్రమ వసూళ్ళకుపాల్పడినట్లు అరోపణలు వస్తే వెంటనే వారిని తొలగించి వారి స్థానంలో నూతన విఓఏలను నియమిస్తామన్నారు. రుద్రవరం వెలుగు కార్యాలయంలో పలురకాల పథకాలకు సంబంధించిన రూ.80 లక్షలు అవినీతి జరిగినట్లు అరోపణలు రావడంతో జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొదుపు మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు స్నేడ్‌నెట్స్, చేపల పెంపకం, అరకు కాఫీ వంటి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. స్త్రీనిధి ఏజిఎం నాగప్రసాద్, టిపిఎం ఐబి నాయక్, డేటా అపరేటర్ గోపాల్, ఏపీఎం వసంతకుమారి, అయా మండలాల ఏపీఎంలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

**SIVA RANGA COLLEGE OF EDUCATION**
KOILKUNTLA, NANDYAL DISTRICT — 518134.
**SPOT & MANAGEMENT QUOTA**
Admissions 2025-26 Course - B.Ed.
Spot & Management Quota (Category-B) for Seats
Applications are inviting within the date of 15-11-2025
Eligibility : 50% for OC, SC, ST, BC Students
In the Qualifying Examination (Degree, Engineering, Agree, Pharmacy) **Contact: 9396554737, 9493847134**
**- Correspondent**

# పాత వంతెన పునరద్దరణ, నూత వంతెన నిర్మాణ పనులు వేగవంతం

**: రాక పోకలకు ఇబ్బంది లేకుండా.. తాత్కాలిక చర్యలు**



**నంద్యాల, నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి**
కుందూనది పాత వంతెన శిథిలావస్థకు చేరుకున్న నేపద్యములో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటుటనే నూతన వంతెన నిర్మాణ పనులు వేగవంతము చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. గురువారము నంద్యాలపట్టణంలోనిపాత కుందూ నది వంతెన ప్రస్తుత స్థితిని జేసి కార్తిక్ అర్డిఓ విశ్వనాద్, మున్సుపల్ కమీషనరు శేషన్నలతో కలిసి కలెక్టరు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ కుందూనది పాతవంతెన శిథిలావ్థకు చేరుకున్న దృష్ట్యా ప్రభుత్వం అప్పటికే నూతనవంతెననిర్మాణానికి భూసేకరణ నిదులు విడుదల చేసిందన్నారు. కొత్తవంతెన పూర్తవడానికి కొంత సమయం పట్టే అవకాశము ఉందని అంత వరకు రాకపోకలకు ఇబ్బంది కలుగకుండ పాత వంతెనను బలోపేతము చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతంవంతెన సామర్థ్యాన్ని పెంచేందుకు బిటుమిషన్ (బిటి) లేయరు వేసి వంతెనకు ఇరువైపులా ఇనుప రైలింగులు ఏర్పాటు చేయడము జరుగుతోందన్నారు. ఈ పనులు వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అదికారులకు కలెక్టరుఅదేశాలు జారీ చేశారు. వంతెన దృడత్వంను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా స్కూలు బస్సులు, అంబులెన్సులు కార్లు, ద్విచక్ర వాహనాలు రైతుల ట్రాక్టర్లు మాత్రమే వంతెన మీద వెళ్లేలా అనుమతిస్తామన్నారు. బారీ వాహనాలను మళ్లించే చర్యలు ఇప్పటికే ప్రారంబించామన్నారు.కొత్తవంతెన పనులు పూర్తి అయ్యేంత వరకు పాత వంతెన వినయోగంలో జాగ్రత్తలు పాటించాలని అదికారులకు సూచించి నియమాలను తప్పనపక పాటించాలని కలెక్టరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు కలెక్టరు మున్సుపల్ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన కొత్త కార్యాలయాల భవనాలు నిర్మాణం కోసం అ స్థలాలును ఉప యోగించే అవకాశాలపై ప్రణాళిక రూపొందించాలని అదికారులను అదేశించారు.

# ప్రజల సంక్షేమమే.. ప్రభుత్వ లక్ష్యం..!

**– పార్టీ కోసం కష్టపడే వారికే గుర్తింపు**
**– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి**

**హాలహర్వి, నవంబరు13, ప్రభాతవార్త;**
ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గూళ్యం గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని శ్రీ గాదిలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నాడన్నారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని ఆమె కొనియాడారు. టీడీపీ పార్టీకి పార్టీ కార్యకర్తలే వెన్నెముక అని తెలిపారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే కార్యకర్తలకు, నాయకులకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఆమె కార్యకర్తలకు సూచించారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం శివప్రసాద్, ఆలూరు వ్యవసాయ కమిటీ మార్కెట్‌యార్డు చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్, దేవరగట్టు మాల



మల్లేశ్వరస్వామి ఆలయ చైర్మన్ వీర నాగప్ప, టీడీపీ సీనియర్ నాయకులు గూళ్యం ప్రకాష్, హాలహర్వి శ్రీధర్, మండల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు కృష్ణమనాయుడు, పూజారి మల్లన్న, మాజీ ఎంపీటీసీ లింగమల్లప్పవ, డీపీ గాదిలింగప్ప, కమలాకర్, వలి, మారుతి, నాగరాజు, మీసాల పంపాపతి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలపై.. సమావేశం

**: ఆసుపత్రి సేవల్లో మెరుగుదల కోసం సూచనలు**
**– సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు**



**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 13ప్రభాతవార్త :**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వైద్యసేవకు సంబంధించిన పెంచిన నెలవారీ కేసుల టార్గెట్లను అధిగమించేలా పనిచేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ క్లైమ్‌లు మరియు ప్రియారిటైజేషన్ కేసులను ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని ఆదేశించారు. సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో పెండింగ్ కేసులు లేకుండా నిరంతరం పరిశీలన చేయాలని, సడన్ సర్ప్రైజ్ విజిట్ సమయంలో నిర్లక్ష్యం కనబరిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశానికి ఆర్ఎంఓ డా. వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎస్ఆర్ఎంఓ డా. పద్మజ, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ మంజూరు చేసి ఆదుకోండి సారూ..



**మహానంది, నవంబరు 13, ప్రభాతవార్తః**
మహానంది మండలం గాజుల పల్లె గ్రామంలో ఎస్సీకాలనీకి చెందిన పి బాలనరసింహుడు అనే వ్యక్తికి పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని అధికారులను కోరారు. గురు వారం ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో తన రెండు కాళ్లు కోల్పోయానని తెలిపారు. జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని రెండు కాళ్లు లేక వీల్‌చైర్‌లో తన ఇద్దరి కొడుకుల మీద ఆధారపడి తీవ్ర ఇబ్బందులు పడుతునా న్నమని అవేదన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టు తిరిగినా పింఛన్ నేటికి మంజూరు కాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వికలాంగుల పింఛన్ మంజూరు చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# నేలబెలుం తిరునాల ఏర్పాట్ల పరిశీలన

**– సిఐ రమేష్‌బాబు**



**కొలిమిగుడ్ల, నవంబరు 13, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె సమీపంలో ఉన్న నేలబెలుం మల్లేశ్వరస్వామి తిరునాల వచ్చే సోమవారం జరుగుతున్న సందర్భంగా కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు దేవాలయ కమిటీ సభ్యులతో సమావేశమై తిరునాల రోజు భక్తులకు దర్శనం, క్యూలైన్, నేలబెలుం కోనేరు వద్ద, భోజన కార్యక్రమాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి దేవాలయ కమిటీ సభ్యులను సమావేశ పరిచి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే వాహనాల పార్కింగ్ స్థలం క్లియర్ చేయాల్సిందిగా దేవాలయ కమిటీ పెద్దలకు తెలిపారు.

# సురేంద్ర నాయుడు కుటుంబానికి మంత్రి నారా లోకేష్ భరోసా



**ఆలూరు, నవంబరు 13,ప్రభాతవార్త:**
జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వాల్మీకి సురేంద్ర నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలలో గుండె పోటుతో మృతి చెందాడు. ఇటీవలే సురేంద్రనాయుడు సోదరుడు వాల్మీకి ఓబులేషనాయుడు స్తానిక నాయకులతో కలిసి ఉండవల్లిలో రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యలను వివరించినట్లు ఆయన తెలిపారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతు తమ సోదరుడు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి, ప్రజల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేశాడన్నారు. మంత్రి నారా లోకేష్ కు అన్ని విషయాలు తెలిపామని, తమ కుటుంబానికి న్యాయం చేసి పార్టీలో తగిన స్థానం (నామినేటెడ్) కల్పించి ఆదుకోవాలని కోరినట్లు ఓబులేష్‌నాయుడు తెలిపాడు. దీంతో సానుకూలంగా రాష్ట్ర ఐటి మంత్రి స్పందించి త్వరలో సురేంద్రనాయుడు కుటుంబాన్ని పిలిపించి మాట్లాడి అన్ని విధాలుగా సహకారం అంధిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# అర్జీకి నాణ్యమైన పరిష్కారమివ్వాలి..

**: పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోపు పరిష్కరించాలి**
**: హౌసింగ్ దరఖాస్తుల వెరిఫికేషన్ వేగవంతం చేయాలని ఆదేశాలు..**
**: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పై పురోగతి సాధించాలని సూచనలు**



**కర్నూలు, నవంబర్ 13, ప్రభాతవార్త :**
పిజిఆర్ఎస్ లో వచ్చే ప్రతి అర్జీని గడువు లోపు, నాణ్యతతో పరిష్కరించాలన్నది జిల్లాకలెక్టర్ డా. ఏ. సిరి స్పష్టమైన ఆదేశం. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, సర్వే శాఖల అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పరిష్కారంపై సీఎం కార్యాలయం నేరుగా పర్యవేక్షణ చేస్తున్నదని తెలిపారు. ప్రతి అధికారి రోజువారీగా లాగిన్ అయి "ఎట్ టూ వ్యూ" అర్జీలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఆలస్యంగా పరిష్కరించే క్రమంలో నాణ్యత కోల్పోతే ఇంప్రాపర్ రెడ్రెస్సల్ గా పరిగణించి రీ ఓపెన్ అవుతాయని హెచ్చరించారు. నేరుగా అర్జీదారులతో మాట్లాడి, స్వయంగా ఎండా ర్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ సూచనలను పాటించని అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రీ ఓపెన్ అయిన అర్జీలను సక్రమంగా పరిష్కరించి, మళ్లీ రీ ఓపెన్ కాకుండా చూడాలని కర్నూలు, పత్తికొండ ఆర్డీవోలతో పాటు తహసీల్దార్లకు సూచించారు. హౌసింగ్ దరఖాస్తుల వెరిఫికేషన్ వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్లను, తహసీల్దార్లను ఆదేశించారు. ఆదోనిలో ఎక్కువ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, అక్కడి అధికారులు సమన్వయంతో పని చేసి వాటిని పూర్తి చేయాలని సూచించారు. కౌతాళం, హోళగుంద, ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లో కూడా దరఖాస్తులు గడువు దాటినందున వెంటనే వెరిఫై చేయాలని ఆదేశించారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పత్తికొండ, పాణ్యం, ఆలూరు, మంత్రాలయం, ఆదోని, కోడుమూరు, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో పురోగతి ఉన్నప్పటికీ కర్నూలు నియోజకవర్గం వెనుకబడి ఉందని పేర్కొన్నారు. బి.ఎల్.ఓ వారీగా సమీక్షలు నిర్వహించి మ్యాపింగ్ పూర్తిచేయాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి.ఆర్.ఓ వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఆర్డీఓ అజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత కమిటీలకు ఎంపికైన అధ్యక్షులకు.. ప్రమాణస్వీకారోత్సవాలు

**– హాజరైన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**
**– భారీగా తరలొచ్చిన టీడీపీ శ్రేణులు**



**కోడుమూరు, నవంబర్ 13, ప్రభాతవార్త ః**
కోడుమూరు నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీలకు ఎంపికైన అధ్యక్షులకు కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి సమక్షంలో ఘనంగా ప్రమాణస్వీకారోత్సవాలను నిర్వహించారు. స్థానిక స్నేహ వినాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి పట్టణ టీడీపీ అధ్యక్షుడు గంగాధర్ నాయుడు అధ్యక్షత వహించారు. అన ంతరం జరిగిన కార్య క్రమానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలొచ్చారు. నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండల కన్వీనర్లు,గ్రామ కమిటి,క్లస్టర్ కమిటి,బూత్ కమిటీలకు ఎంపికైన అధ్యక్షులకు ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయా మండలాల కన్వీనర్లు ప్రసంగించారు. నేడు పార్టీ పరంగా లభించిన పదవులను పొందిన అధ్యక్షులంతా క్రమ శిక్షణతో ఉండి పార్టీ బలోపేతకానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతే గాక త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవాలని సూచించారు. అనంతరం జరిగిన సమావేశంలో కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వాన నేడు జరిగిన గ్రామ కమిటీల అధ్యక్షుల ప్రమాణస్వీకారాలను నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారద్యంలో అభివృద్ధివైపు పరుగులు తీస్తుందన్నారు. కర్నూలు జిల్లాల్లో త్వరలో భారీ పరిశ్రమలు రాబోతున్నాయని, అంతే గాక ఇక్కడ ఉన్న నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నా యన్నారు. అదే విధంగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో సారి నియోజకవర్గం స్థాయిలో ఉన్న అన్ని స్థానాలల్లో పసుపు జెండాను ఎగుర వేసేందుకు శ్రేణులు అంతా సైనికుల్లా పనిచే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్,కర్నూలు మండల టీడీపీ కన్వీనర్లు అను గొండల రామక్రిష్ణారెడ్డి, సురేష్,చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు గాజులదిన్నే ప్రాజెక్ట్ కమిటి అధ్యక్షులు కె.యి మల్లికార్జునగౌడ్,లద్దగిరి సింగిల్ విండో అధ్యక్షులు పట్టెక్రిష్ణ, బలరామ్,ఎల్లప్ప నాయుడు,డీలర్ క్రిష్ణ, మధు, చిల్లబండ భాష,ఎం. విష్ణువర్ధన్‌రెడ్డి, ఇంతియాజ్,నిహార్,గోరంట్ల మధు,బాలక్రిష్ణ,ప్యాలకుర్తి వెంకటేశ్వర్లు, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు.. కమిటిలలో పెద్దపీఠ

**: పండుగలాగ తెలుగుదేశం పార్టీ కమిటిల ప్రమాణ స్వీకారం**
**: పదవిని బాధ్యతగా స్వీకరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**
**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**




**ఆత్మకూరు, నవంబర్13, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు రాష్ట్రవా వ్యప్తంగా కమిటిలలో పెద్దపీఠ వేయడం జరుగుతుందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎండబు ్ల ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గస్థాయిలో నూతన కమిటిలలో అవకాశం వచ్చిన మండల గ్రామ నియోజకవర్గ నాయకులకు పదవిని బాధ్యతగా స్వీకరించిన నాయకులకు ప్రమాణస్వీకారం చేయించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు రాష్ట్రల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శ్రీశైలం నియోజకవర్గం మాజీ మంత్రి స్వర్గీయ బుడ్డా వెంగళరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నియోజకవర్గం ఎంఎల్ఏ ఘనంగా నివాళ్లులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి తెలుగు తమ్ములు సంబరాలు నిర్వహించుకున్నారు. కమిటి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్, యూనిట్, బూత్‌కమిటిల ప్రమాణ స్వీకారం పండుగలాగ జరగడం హర్శించదగ విషయమని కొనియడారు. తెలుగుదేశం పార్టీలో విలువలు, విశ్వసనీయత క్రమశిక్షణకు మారుపేరు అని గుర్తు చేశారు. కార్యకర్తల త్యాగల వలనే నాలుగున్నర దశాబ్దాలుగా తెలుగు ప్రజలకు సేవ చేసుకునే అదృష్టం కలిగిందని గుర్తు చేశారు. నూతనంగా మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ గ్రామ బూత్ కమిటి సభ్యులు క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేసే లక్ష్యంగా ముందుకు వెళ్లే పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవాలని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఏడాదిన్నర పాలనలో రూ.200కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్ళ వైసిపి పాలనలో రాష్టాని అదోగతి పాలు చేసి అప్పుల కుప్పగా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో కేసికెనాల్ రాష్ట్ర చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, సీనియర్ నాయకులు కంచర్ల సురేష్‌రెడ్డి, మహనంది ఎంపిపి బుడ్డా రెడ్డి యశస్విని, మార్కెట్‌యార్డు చైర్మన్ కృష్ణరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం టిడిపి సీనియర్ యువ నాయకుడు యుగంధర్‌రెడ్డి, నియోజకవర్గ స్థాయిలోని మహనంది, బండిఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు, శ్రీశైలం మండలాల అధ్యక్షులు జెట్టి.వేణు గోపాల్, శ్రీనివాసరెడ్డి, రవీంద్రబాబు, ఎంఎల్ఏ కలాం, నాగకృష్ణరెడ్డి, శివశంకర్, క్లస్టర్ ఇంచార్జీలు రమణ, ఉమా, రాజారెడ్డి, దినకర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ షాబుద్దిన్, ఖలీల్, రఘుస్వామిరెడ్డి, మౌళీశ్వరరెడ్డి, టిడిపి నాయకులు అబ్దులాపురం బాష, శివప్రసాద్‌రెడ్డి, శశికళ, మల్లికార్జునరెడ్డి, కలిముల్లా, శ్రీశైల దేవస్థానం బోర్డు సభ్యులు భరద్వాజ శర్మ, గంగమ్మ, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నజీర్‌అహ్మద్, సాయిబాబరెడ్డి, ఉమామహేశ్వరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తిరుపమయ్య, వార్డు కౌన్సిలర్లు మిట్టకందాల మహ్బోతులా , హరిప్రసాద్, మైనార్టీ నాయకులు నూర్‌బేగ్, కలిలుల్లా, సతీష్‌బాబు, షాకీర్‌హుసేన్, మండల ఉపాధ్యాక్షులు బాపణం తాపురం సీనియర్ నాయకులు వి.ప్రసాద్‌రావు, మహిళ నాయకురాలు సరోజ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

# చండీ హోమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే దంపతులు

**ఎమ్మిగనూరు రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త**
పట్టణంలో వివర్స్ కాలనీ మైదానం లో 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవము లో భాగంగా చండీ హోమంలో పాల్గొన్న జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వశాంతి మహాయాగం ఎమ్మిగనూరులో నిర్వహించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ యాగం ద్వారా వ్యాపారస్తులు, రైతులు, ప్రజలు, సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆయన అన్నారు. అలాగే శ్రీశ్రీశ్రీ స్వరూపనంద స్వామీజీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.



# పోలీసు స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన యస్‌పి

**: సిబ్బంది, కొరత, ట్యాబ్‌ల పనితీరుపై అరా**



**నంద్యాల, నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి**
జిల్లా యస్‌పి సనీల్ షేరాన్ గురువారము జిల్లాలో మూడు పోలీసు స్టేషన్‌లను అకస్మికంగా తనికీ చేశారు అందులో గోస్పాడు, రేవనూరు, కోవెలకుంట్ల స్టేషన్‌లను అయన తనికీ చేశారు.ఇందులో స్టేషన్‌ల పరిదిలోని హోంగాడ్సు ఎంత మంది ఉన్నారు. అందులో పురుషులు, స్త్రీలు ఎంత మంది అనే దానిపై అరా తీశారు. అలాగే రేవనూరులో సిబ్బంది కొరత ఉందని చెప్పడము జరిగింది.అలాగే దీనిపై యస్‌పి స్పందించారు. అలాగేగ్రేవ్ మరియు పెండింగు కేసులు పరిశీలించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో బాగంగా స్వయంగా వాహన తనికీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణే ద్యేయంగా పని చేయాలని పులు సూచనలు ఇచ్చారు. అంతకు ముందుగాస్టేషన్‌లు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్టేషన్‌కు వచ్చే పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి చట్టపరిదిలో వారి సమస్యలను పరిస్కరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపరాదని ప్రజలకు తెలియ చేస్తు గ్రంక్ అండ్ డ్రైవన పరిటలు చేస్తున్న పనితీరును స్వయంగా పర్యవేక్షించారు. పోలీసు స్టేషన్ పరిదిలో గ్రామల్లో ఎలాంటి గొడవలు అల్లర్లు జరుగకుండా అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడమంతో పాటు సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాల న్నారు. ఈకార్యక్రమంలో సిఐ హనుమంత్‌నాయక్, యస్‌ఐలు మల్లికార్జునరెడ్డిభూపాల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం ప్రజల మనసులో నిలిచిన పార్టీ

**: మాజీ ఎమ్మెల్యే ఆదోని టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు.**



**ఆదోని నవంబర్ 12 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ ప్రజల మనసులో నిలిచిన పాటని మనమందరం ఒకే కుటుంబం తెలుగుదేశం పార్టీ ప్రజా విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం ప్రతి ఒక్క బూత్ కోట. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే ఆదోని టిడిపి ఇంచార్జ్ కొంకా మీనాక్షి నాయుడు అన్నారు. గురువారం ఆదోనిలో టిడిపి బూత్ క్లస్టర్ యూనిట్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కొంకా మీనాక్షి నాయుడు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాంతరం టిడిపి జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది తర్వాత మహానేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పస్తుపాటి నాగరాజు. ఏపీ సివిల్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి. ఏపీ రాష్ట్ర కురువల కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాడు మాట్లాడుతూ మహానేత నందమూరి తారక రామారావు స్పూర్తి ప్రతి కార్యకర్తలు ప్రజాసేవ పట్ల అంకిత భవాని రగిలిస్తోందని మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు దురదృష్ట క్రమశిక్షణ ప్రజల పట్ల నీ బద్ధత మన అందరి మార్గదర్శకాలు ప్రతి ఒక కోటలా. ప్రతి కార్యకర్త ఒక సైనికుల పని చేస్తే టిడిపి విజయాన్ని ఎవరో అటుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు ఉమపతి నాయుడు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెకల రామకృష్ణ. పట్టణ అధ్యక్షుడు వాల్మీకి తిమ్మప్ప. మండల అధ్యక్షుడు శివప్ప. ఎల్ఎల్సి చైర్మన్ రామ్ స్వామి. జిల్లా మైనార్టీ నాయకులు భాష. శ్రీకాంత్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాడేగల అయ్యన్న.పడేగల్ అయ్యన్న. రామస్వామి నాయుడు రామస్వామి నాయుడు.సాధిక బేగం. రాజేశ్వరి. యువ నాయకులు భూపాల్ చౌదరి. మారుతి నాయుడు. సిద్ధార్థ నాయుడు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు

# కోటి దీపోత్సవం పనులను పరిశీలించిన చైర్మన్



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు13, ప్రభాతవార్త**
శ్రీశైలక్షేత్రంలో నేడు జరుగు నున్న కోటీ దీపోత్సవం పనులను శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు దేవస్థానం అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు .శ్రీగిరి క్షేత్రంలో మొదటిసారిగా ఆలయ గంగధర మండపం వద్ద కోటీ దీపోత్సవం జరుగుతున్న నేపధ్యాంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందిగా పనులు చేయాలని చైర్మన్ అదికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కార్తికమాసంలో ప్రతి సోమవారం రోజున పుష్కరిణి వద్ద లక్షదీపోత్సవం,దశ హారతులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ ఏడాది కొత్తగా కోటి దీపోత్సవ కార్యక్రమం జరిగించడం మంచి శుభ పరిణామం అన్నారు. దేవస్థానం ఇచ్చిన పాసులతో సమయానికి కార్యక్రమంలో పాల్గొని విజయవంత చేసి శ్రీస్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో సామవేద షణ్ముఖశర్మ ప్రవచనం ఉంటుందని తెలిపారు. మండలి సభ్యులు మేడ మురళీధర్,ఈఈ నరసింహారెడ్డి,సిఎస్ఓ శ్రీనివాసరావు,ఏఈఓ స్వాములు,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.